TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
బుధవారం జూన్ 19,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం జూన్ 19,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## గెలిస్తే ఒకలా.. ఓడితే మరోలా



2

# ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు.. అమరావతి రైతుల నీరాజనం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అమరావతి రైతుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మంత్రిగా ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి రాజధాని ప్రాంతానికి వచ్చిన ఆయనకు అడుగడుగునా రైతులు, మహిళలు, కూలీలు నీరాజనాలు పలికారు. సీడ్ యాక్సెస్ రహదారి నుంచి వెలగపూడి సచివాలయం వరకు పూలు పరిచి ఆహ్వానించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అమరావతి ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు పవన్ రాగా, అప్పట్లో పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆయన వెనక్కి తగ్గకుండా ముళ్లకంచెలు దాటుకొని వచ్చి మరీ రైతులకు అండగా నిలబడ్డారు. ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ అన్నదాతలు పవన్ మెడలో ఆకుపచ్చ కండువాలు, భారీ గజమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. తాళ్లాయ పాలెం కూడలి వద్ద న్యాయదేవత విగ్రహానికి పవన్ పుష్పాంజలి ఘటించారు. కాన్వాయ్‌కు ఎదురుగా మహిళలు మోకాళ్లపై నిల్చొని నమస్కరించగా, వారితో కరచాలనం చేసి ముందుకు సాగారు. సుమారు 6 కి.మీ ప్రయాణానికి గంట సమయం పట్టింది. దారి పొడవునా ఎన్డీయే పార్టీల జెండాలు, బ్యానర్లతో నింపేశారు.

**పూలమయమైన సీడ్ యాక్సెస్ రహదారి**

**యువత జోరు.. నినాదాల హోరు**

జై అమరావతి, న్యాయం గెలిచింది, ధర్మం నిలిచింది, ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి అంటూ పవన్ కాన్వాయ్ ముందు రైతులు నినాదాలతో హోరెత్తించారు. యువకులు పుష్పగుచ్ఛాలిచ్చి, సెల్ఫీలు దిగారు. టపాసులు కాల్చారు. డప్పులు, డీజేలు, గీతాల హోరు నడుమ నృత్యాలు చేశారు. మహిళలు హారతులిచ్చి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. జనసేనకు చెందిన ఇద్దరు ఎంపీలు, 21 మంది ఎమ్మెల్యేల ఫొటోలతో కూడిన దండను ఓ అభిమాని పవన్‌కు అందజేయగా, ఆయన దాన్ని ఆసక్తిగా చూసి, భద్రపర్చాలంటూ సిబ్బందికి ఇచ్చారు. ఓ మహిళా అభిమాని తన కుమార్తెతో రాగా, పవన్ ఆ చంటి బిడ్డను ఎత్తుకొని ఆప్యాయత చాటారు. ర్యాలీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, రాజధాని ఐకాస నేతలు పాల్గొన్నారు.

పూలమయమైన సీడ్ యాక్సెస్ రహదారి

**యువత జోరు.. నినాదాల హోరు**

జై అమరావతి, న్యాయం గెలిచింది, ధర్మం నిలిచింది, ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి అంటూ పవన్ కాన్వాయ్ ముందు రైతులు నినాదాలతో హోరెత్తించారు. యువకులు పుష్పగుచ్ఛాలిచ్చి, సెల్ఫీలు దిగారు. టపాసులు కాల్చారు. డప్పులు, డీజేలు, గీతాల హోరు నడుమ నృత్యాలు చేశారు. మహిళలు హారతులిచ్చి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. జనసేనకు చెందిన ఇద్దరు ఎంపీలు, 21 మంది ఎమ్మెల్యేల ఫొటోలతో కూడిన దండను ఓ అభిమాని పవన్‌కు అందజేయగా, ఆయన దాన్ని ఆసక్తిగా చూసి, భద్రపర్చాలంటూ సిబ్బందికి ఇచ్చారు. ఓ మహిళా అభిమాని తన కుమార్తెతో రాగా, పవన్ ఆ చంటి బిడ్డను ఎత్తుకొని ఆప్యాయత చాటారు. ర్యాలీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, రాజధాని ఐకాస నేతలు పాల్గొన్నారు.

## జగన్ మాయామహల్.. అన్నీ విదేశీ వస్తువులే



2

# నైపుణ్యాభివృద్ధికి శ్రీకారం



**-రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలకు కొత్తరూపు**

**-ఉపాధికి గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకునే వారికీ ఇక్కడ శిక్షణ ఇస్తాం**

**-మన చదువులు అవుటాఫ్ సిలబస్‌గా మారిపోయాయి**

**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**నాలుగు అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్లకు శంకుస్థాపన**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

"సాంకేతిక నైపుణ్యం, అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంటర్ స్థాయిలోనే విద్యార్థులకు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటీఐలను రూ.2,324 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నాం. పదో తరగతి చదివి ఉపాధి కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్లాలనుకునే వారినీ ఐటీఐల్లో చేర్పించుకుని.. అక్కడ ఏయే సంస్థలు, రంగాల్లో ఉపాధి అవకాశాలున్నాయో తెలుసుకుని వాటిల్లో శిక్షణ ఇవ్వనున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలు(అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్స్)గా రూపొందిస్తున్న సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని మల్లేపల్లి ఐటీఐలో నిర్వహించిన నాలుగు కేంద్రాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే ప్రతి ఒక్కరి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అక్కడ వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా దౌత్యపరంగా సంప్రదింపులు నిర్వహించి న్యాయం చేస్తుంది. ప్రస్తుతం పదోతరగతి చదవకుండానే ఉపాధి కోసం ఏజెంట్ల ద్వారా గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో ఎవరూ ఎదుర్కోకుండా మేం జాగ్రత్తలు తీసుకుంటాం. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం, ఉపాధి లభించాలంటే పట్టా ఉంటే సరిపోదు..

మిగతా 2 వ పేజీలో

# రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

## రాజ్‌భవన్ వద్ద బైఠాయించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

నీట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారాస విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాజ్‌భవన్ ముట్టడికి యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు మంగళవారం రాజ్‌భవన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఒక దశలో గేట్లు ఎక్కేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారంతా అక్కడే బైఠాయించే ప్రయత్నం చేయగా.. అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి. వాగ్వాదాల మధ్య వారందరినీ పోలీసులు ఎస్సార్‌నగర్ ఠాణాకు తరలించారు.

మిగతా 2 వ పేజీలో






# నైపుణ్యాభివృద్ధికి శ్రీకారం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

సాంకేతిక నైపుణ్యం ఉండాలి. విశ్వవ్యాప్తంగా విద్యాబోధనలో అత్యాధునిక మార్పులుసంతరించుకుంటుంటే.. మనం మాత్రం 40, 50 ఏళ్ల క్రితం ఉన్న విధానాలు అనుసరిస్తూ అప్పటి విద్యను బోధిస్తున్నాం. దీంతో మన చదువులు అవుటాఫ్ సిలబస్‌గా మారిపోయాయి. ఇంటర్ చదవలేనివారు ఐటీఐలో చేరితే కొంతైనా విజ్ఞానం వస్తుందన్న భావనతో కొందరు తల్లిదండ్రులు పిల్లలను ఇందులో చేర్పిస్తున్నారు. ఐటీఐలను అధునాతన విజ్ఞాన కేంద్రాలుగా మార్చాక వాటిల్లో చేరేందుకు విద్యార్థులు పోటీపడతారు" అని సీఎం చెప్పారు.

ఇంజినీర్‌కు రూ.15 వేలు.. మేస్త్రీకి రూ.60 వేలు..

"చదువున్నా సాంకేతిక నైపుణ్యం, అనుభవం లేకపోతే డిగ్రీ సర్టిఫికెట్ల ఉపయోగం అంతంత మాత్రమే. ఎందుకంటే నేను ఇల్లు కట్టించేప్పుడు సైట్ సూపర్‌వైజర్‌గా ఇద్దరిని నియమించుకుందామని అనుకున్నా. సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన నలుగురైదుగురు విద్యార్థులు వచ్చారు. నెలకు రూ.15వేలు జీతం ఇస్తే పనిచేస్తామన్నారు. అనుభవజ్ఞుల కోసం వాకబు చేస్తే ఒక మేస్త్రీ వచ్చాడు. నెలకు రూ.60వేలు ఇస్తే పనిచేస్తానన్నాడు. ఇది నా స్వీయ అనుభవం. సివిల్ ఇంజినీర్లు అత్యాధునిక సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొంటే వారికి రూ.లక్షల్లో జీతాలొస్తాయి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల అభివృద్ధిలో భాగస్వామి అయినందుకు టాటా టెక్నాలజీస్ ప్రతినిధిసుశీల్ కుమార్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

ఐటీఐలలో వర్చువల్ రియాల్టీ ప్రయోగశాలలు..: మంత్రి శ్రీధర్‌బాబు

రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటీఐలలో వర్చువల్ రియాల్టీ ప్రయోగశాలలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రభుత్వ ఐటీఐలలో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా విద్యా, విజ్ఞాన కేంద్రాలుగా మారనున్నాయని ఇందుకోసం టాటా టెక్నాలజీస్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు. రోబోటిక్స్, కృత్రిమ మేధ, వర్చువల్ రియాల్టీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు నేర్పించనున్నామని వివరించారు. యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా త్వరలో నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. టాటా టెక్నాలజీస్ ప్రతినిధి సుశీల్ కుమార్, కార్మికశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రాణికుముదిని, కార్మికశాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, ఎమ్మెల్సీ రహమత్ బేగ్, కాంగ్రెస్ నేత ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు.. అమరావతి రైతుల నీరాజనం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అమరావతి రైతుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మంత్రిగా ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి రాజధాని ప్రాంతానికి వచ్చిన ఆయనకు అడుగడుగునా రైతులు, మహిళలు, కూలీలు నీరాజనాలు పలికారు. సీడ్ యాక్సెస్ రహదారి నుంచి వెలగపూడి సచివాలయం వరకు పూలు పరిచి ఆహ్వానించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అమరావతి ఉద్యమానికి మద్దతు తెలిపేందుకు పవన్ రాగా, అప్పట్లో పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆయన వెనక్కి తగ్గకుండా ముళ్లకంచెలు దాటుకొని వచ్చి మరీ రైతులకు అండగా నిలబడ్డారు. ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ అన్నదాతలు పవన్ మెడలో ఆకుపచ్చ కండువాలు, భారీ గజమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. తాళ్లాయ పాలెం కూడలి వద్ద న్యాయదేవత విగ్రహానికి పవన్ పుష్పాంజలి ఘటించారు. కాన్వాయ్‌కు ఎదురుగా మహిళలు మోకాళ్లపై నిల్చొని నమస్కరించగా, వారితో కరచాలనం చేసి ముందుకు సాగారు. సుమారు 6 కి.మీ ప్రయాణానికి గంట సమయం పట్టింది. దారి పొడవునా ఎన్డీయే పార్టీల జెండాలు, బ్యానర్లతో నింపేశారు.

పూలమయమైన సీడ్ యాక్సెస్ రహదారి

యువత జోరు.. నినాదాల హోరు

జై అమరావతి, న్యాయం గెలిచింది, ధర్మం నిలిచింది, ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతి అంటూ పవన్ కాన్వాయ్ ముందు రైతులు నినాదాలతో హోరెత్తించారు. యువకులు పుష్పగుచ్ఛాలిచ్చి, సెల్ఫీలు దిగారు. టపాసులు కాల్చారు. డప్పులు, డీజేలు, గీతాల హోరు నడుమ నృత్యాలు చేశారు. మహిళలు హారతులిచ్చి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. జనసేనకు చెందిన ఇద్దరు ఎంపీలు, 21 మంది ఎమ్మెల్యేల ఫొటోలతో కూడిన దండను ఓ అభిమాని పవన్‌కు అందజేయగా, ఆయన దాన్ని ఆసక్తిగా చూసి, భద్రపర్చాలంటూ సిబ్బందికి ఇచ్చారు. ఓ మహిళా అభిమాని తన కుమార్తెతో రాగా, పవన్ ఆ చంటి బిడ్డను ఎత్తుకొని ఆప్యాయత చాటారు. ర్యాలీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, రాజధాని ఐకాస నేతలు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ ముట్టడికి యత్నం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి:

నీట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారాస విద్యార్థి విభాగం (బీఆర్‌ఎస్వీ) రాజ్‌భవన్ ముట్టడికి యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు మంగళవారం రాజ్‌భవన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఒక దశలో గేట్లు ఎక్కేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం వారంతా అక్కడే బైఠాయించే ప్రయత్నం చేయగా.. అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి. వాగ్వాదాల మధ్య వారందరినీ పోలీసులు ఎస్సార్‌నగర్ ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. నీట్ అవకతవకలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. గవర్నర్ చొరవ తీసుకొని ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు స్పందించకపోతే బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు తుంగ బాలుతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలిస్తే ఒకలా.. ఓడితే మరోలా

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ఫలితాలు వెలువడగానే 'పథకాలు తీసుకున్నవారంతా ఏమయ్యారు' అంటూ తన ఓటమి నెపాన్ని ప్రజలపై నెడుతూ మాట్లాడిన వైకాపా అధ్యక్షుడు జగన్.. ఇప్పుడు ఈవీఎంలపై కొత్త పల్లవినెత్తుకున్నారు. ఈవీఎంలు వద్దు..బ్యాలట్ పేపర్లను వాడే దిశగా మనం ముందుకు కదలాలి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. మంగళవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'న్యాయం అందడమే కాదు.. అలా అందజేసినట్లుగా కనిపించాలి. ప్రజాస్వామ్యం బలంగా ఉండడమే కాదు, నిస్సందేహంగా బలంగా ఉన్నట్లు కనిపించాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జరిగే ఎన్నికల్లో ఈవీఎంలను కాకుండా బ్యాలట్ పత్రాలనే వినియోగిస్తున్నారు. మన ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించేందుకు మనం ఆ దిశగా ముందుకు కదలాలి' అంటూ మంగళవారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

80శాతం మంది ఓటేసినా ఒక్క ఫిర్యాదూ లేదు

ఇదే జగన్ 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈవీఎంలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు మరోలా ఉన్నాయి. అప్పుడు ఏమన్నారంటే.. '80 శాతం ఓటర్లు పోలింగ్ బూత్‌ల్లో బటన్లు నొక్కారు. వారు ఎవరికి ఓటు వేశారో వీవీ ప్యాట్‌లో కూడా కనిపించింది. రెండూ మ్యాచ్ అయ్యాయి కాబట్టే ఓటు వేసిన వాళ్లంతా సంతృప్తి చెందారు. ఈ 80 శాతం ఓటర్లలో ఏ ఒక్క ఓటరూ ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. నేనున్నా, నేను ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే వీవీ ప్యాట్‌లో సైకిల్ గుర్తు కనిపిస్తే నేనెందుకు గమ్మునుంటా? గమ్మునుండను కదా! అక్కడే బూత్‌లోనే గొడవ చేసి ఉండేవాడిని. అక్కడే ఫిర్యాదు చేసేవాడిని.. అలాగే ఓటేసిన తర్వాత అది వేరే పార్టీకి పడినట్లు ఎవరికీ కనిపించలేదు కాబట్టే.. ఓటర్లు సంతృప్తి చెంది ఎక్కడా ఫిర్యాదులు ఇవ్వలేదు' అని వ్యాఖ్యానించిన విషయం ఇక్కడ పరిశీలనార్హం.

# 1,09,168 మంది పాస్

## టెట్ ఫలితాలను విడుదల




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)లో మొత్తం 1,09,168 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. పేపర్-1లో 57,725 మంది, పేపర్-2లో 51,443 మంది అర్హత సాధించారు. గత నెల 20వ తేదీ నుంచి ఈ నెల 2వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు జరగగా.. వాటి ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పాఠాలు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ల(ఎస్‌జీటీ) ఉద్యోగాలకు అర్హత పొందేందుకు పేపర్-1, ఉన్నత పాఠశాలల్లో(6-10 తరగతులు) బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాల అర్హతకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఫలితాల విడుదల కార్యక్రమంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన పాల్గొన్నారు. ఎస్సీఈఆర్టీ సంచాలకురాలు, టెట్ కన్వీనర్ రాధారెడ్డి లేకుండానే ఫలితాలు విడుదల చేయడం గమనార్హం.

**భారీగా పెరిగిన ఉత్తీర్ణత**

గత ఏడాది సెప్టెంబరులో నిర్వహించిన టెట్‌తో పోల్చుకుంటే ఈసారి పేపర్-1, 2లలో ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది. గతసారి పేపర్-1లో 36.89 శాతం మంది పాస్ కాగా.. ఈసారి ఉత్తీర్ణత శాతం 67.13కు పెరిగింది. అంటే 30.24 శాతం అధికం. పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 15.30 నుంచి 34.18కి పెరిగింది. పేపర్-2లో గణితం-సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రంలకు రెండు వేర్వేరు పేపర్లు ఉంటాయి. గణితం-సామాన్య శాస్త్రంలో 37.40 శాతం మంది, సాంఘిక శాస్త్రంలో 30.61 శాతం మంది పాసయ్యారు. ఇప్పటివరకు తొమ్మిదిసార్లు టెట్ నిర్వహించగా... ఈసారి పేపర్-1లో అత్యధికంగా 67.13 శాతం మంది పాస్ కావడం విశేషం.

**వారు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు**

ఈసారి టెట్ పరీక్షలకు దరఖాస్తు ఫీజును భారీగా పెంచడంపై అభ్యర్థుల నుంచి విమర్శలు వచ్చాయి. దరఖాస్తుల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఫీజు తగ్గింపు నిర్ణయం అమలుకు ఎన్నికల సంఘం అంగీకరించలేదని ప్రభుత్వం తాజాగా తెలిపింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులకు ఉపశమనం కలిగించే నిర్ణయాన్ని బుధవారం ప్రకటించింది. తాజా టెట్‌లో అర్హత సాధించనివారు వచ్చేసారి జరిగే పరీక్షకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. అర్హత సాధించినవారు డీఎస్సీకి ఒకసారి ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

# గొర్రెల పథకం అక్రమాలపై ఈడీ విచారణ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగింది. భారీగా డబ్బు చేతులు మారినట్లు అభియోగాలు వెల్లువెత్తడం, ఇతర రాష్ట్రాల్లోనూ లింకులుండడంతో.. ఇందులో మనీ లాండరింగ్ కోణంపై ఈడీ దర్యాప్తు చేయనుంది. జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి చిరునామాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు.. తదితర సమాచారం ఇవ్వాలని ఈడీ కోరింది. గొర్రెల కొనుగోళ్ల కోసం సమాఖ్య నుంచి ఏయే జిల్లాల అధికారుల ఖాతాల్లో నిధులు జమ చేశారో వారి వివరాలు, ఆయా బ్యాంకు ఖాతాల సమాచారం, లబ్ధిదారుల వాటాగా జమ చేసిన నిధులు, ఏయే ఖాతాల్లో జమ అయ్యాయి? గొర్రెల రవాణా ఏజెన్సీల సమాచారం, వాటికి జరిగిన చెల్లింపుల వివరాలు, గొర్రెలకు కొనుగోలు చేసిన దాణా, దాన్ని ఏయే లబ్ధిదారులకు పంపించారు? దీని కోసం ఎవరికి నిధులిచ్చారు.. ఇలా సమగ్ర వివరాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ పథకంలో జరిగిన అవినీతిపై అంతర్గత నివేదికలతో కూడిన సమాచారం కూడా వెంటనే ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొంది.

**నిందితులు మళ్లీ జైలుకు..**

గొర్రెల పథకం కుంభకోణం నిందితుల విచారణ ముగియడంతో అనిశా అధికారులు మళ్లీ వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. అనిశా అధికారులు అడిగిన ప్రశ్నలకు వీరు సరైన సమాధానాలు చెప్పలేదని తెలుస్తోంది. ఇప్పటివరకు పది మందిని అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయి జైల్లో ఉన్న పశు సంవర్ధకశాఖ సీఈవో రామ్‌చందర్‌నాయక్, మాజీ ఓఎస్డీ కల్యాణ్‌కుమార్‌లను అనిశా అధికారులు న్యాయస్థానం అనుమతితో సోమవారం అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులపాటు వీరిని విచారించేందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అసలు కుంభకోణానికి ఆద్యులెవరు, ఇందులో ఎవరెవరి పాత్ర ఉంది, పదే పదే అవే గొర్రెలను కొన్నట్లు రికార్డుల్లో ఎలా చూపించారు, ఆడిటింగ్‌లో ఈ విషయం ఎందుకు బయటపడలేదు.. తదితర వివరాలు రాబట్టేందుకు అనిశా వీరిద్దర్నీ మూడు రోజులపాటు విచారించింది. అసలు గొర్రెలు అమ్మింది ఒకరైతే.. వాటి తాలూకు డబ్బు దళారుల ఖాతాల్లో జమ అయ్యింది. ఇలా ఎలా చేశారన్న వివరాలు కూడా తెలుసుకునేందుకు అనిశా ప్రయత్నించింది. కానీ మూడు రోజులపాటు అనేక రకాలుగా ప్రశ్నించినా.. నిందితులు ఇద్దరి నుంచి సరైన సమాధానం రాలేదని తెలుస్తోంది. మూడు రోజుల గడువు ముగిసిపోవడంతో అనిశా అధికారులు బుధవారం నిందితులకు వైద్య పరీక్షలు చేయించి జైలుకు తరలించారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 19,2024
హైదరాబాద్

## మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కామెంట్స్



అక్షర విజేత చిలకలూరిపేట
స్వార్థ రాజకీయాల కోసం జగన్ ఎంత నీచానికైనా దిగజారతారు: ప్రత్తిపాటి
రాష్ట్ర ప్రజల తీర్పును అవమానపరిచేలా జగన్‌రెడ్డి ఆరోపణలు: ప్రత్తిపాటి
ప్రజలు ఛీకొట్టి పోమన్నా జగన్ తీరు మార్చుకోకపోవడం విచారకరం: ప్రత్తిపాటి
జగన్ పాలనపై జనం ఎంతగా ఉడికిపోయారో ఓటింగ్ శాతాలే చెప్పాయి: ప్రత్తిపాటి
ఘోరపరాభవం తర్వాత ముఖం చెల్లకే జగన్ అవాకులు చవాకులు: ప్రత్తిపాటి
2019 ఎన్నికల అనంతరం ఈవీఎంలపై ఏం మాట్లాడారో మర్చిపోయారా?: ప్రత్తిపాటి
జగన్‌కు 151 సీట్లు వచ్చినప్పుడు ఈవీఎంలు మంచివి, ఇప్పుడు చెడ్డవా?: ప్రత్తిపాటి
ఈవీఎంల ధ్వంసం, ఎత్తుకెళ్లడంలో వైకాపా చరిత్రను దేశం మొత్తం చూసింది: ప్రత్తిపాటి
ఈవీఎంలపై జగన్ ఆరోపణలు అతడి విపరీత మనస్తత్వానికి నిదర్శనం: ప్రత్తిపాటి
పిచ్చిమాటలు పక్కనపెట్టి జగన్ ఇకనైనా హుందాగా ఓటమిని అంగీకరించాలి: ప్రత్తిపాటి

## దేవరకొండ దుర్గంపార్కుపనులను పరిశీలించిన ఎమ్మెల్యే బాలు నాయక్





అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండ దుర్గం పార్కు, కోట్ల బావిని ఎమ్మెల్యే బాలు నాయక్ మంగళవారం సందర్శించారు. వార్డు పరిశీలనలో భాగంగా పార్క్ పనులను పరిశీలించిసంవత్సరకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఖిల్లా బాయి పునరుద్ధరణ చేపడతామని,పాత అంగడి బజార్లో ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ ఏఈ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దగ్ధం



అక్షర విజేత సిద్దిపేట
నీట్ పరీక్ష పేపర్ లీకేజిపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పీడీఎస్ఈరీ, ఎన్ఎస్యూఐ, ఎస్ఎఫ్ఐ, యూత్ కాంగ్రెస్ సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహకం వల్ల దేశ వ్యాప్తంగా ఇరవై నాలుగు లక్షల విద్యార్థులు నష్టపోయారన్నారు.

## స్వర్ణకారులకు ఉపాధి కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి స్వర్ణకారుల మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య



అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ చేతువృత్తులను చేసుకుని స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కొండోజి నరసింహ చారి దీక్షకు మద్దతుగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘీభావం తెలుపుతూ ముస్తాబాద్ మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు బాలయ్య ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మంగారి దేవాలయం నుండి ప్రధాన రహదారి గుండా స్వర్ణకారులు ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వెళ్లి కార్యాలయంలో వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా చింతచి బాలయ్య మాట్లాడుతూ కార్పొరేట్ షాపుల వల్ల చేతివృత్తుల స్వర్ణకారుల జీవితాలు అతలాకుతులం అవుతున్నాయని అన్నారు స్వర్ణకారులకు ప్రభుత్వం తరపున 5000 పెన్షన్ ఇందులేని స్వర్ణకారులకు డబుల్ బెడ్ రూమ్ అందివ్వాలి ఉపాధి లేక ఆత్మహత్యకు పాల్పడిన స్వర్ణకారులకు ఒక్కొక్కరికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు అంతేకాకుండా ముస్తాబాద్ నూతన బస్టాండ్ లో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి విగ్రహం ఏర్పాటు చేయాలని సబ్సిడీపై నగలు తయారీకి కావలసిన ముడి సరుకులు ఆధునిక యంత్రాలను సబ్సిడీలో అందజేయాలని కోరారు అలాగే స్వర్ణకారుల హెల్పర్ బోర్డు ఏర్పాటు చేసి ఉపాధి కూలిపోతున్న స్వర్ణకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణకారుల మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య. తుమ్మనపల్లి సతీష్. చింతోజీ శ్రీనివాస నారోజు రాజు. వెంగళం శ్రీనివాస్. అనిల్. చింతోజీ సంతోష్. సత్యనారాయణ. బ్రహ్మ చారి. నవీన్. స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల వేతనాలు పెంచాలి



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు వేతనాలు. ,రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ 10 లక్షలు హెల్పర్ కు ఐదు లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది ఈరోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో మల్లేపల్లి సిడిపిఓ కార్యాలయంలో మెమోరాండం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 18000 అంగన్వాడీలకు వేతనం చెల్లించాలని కోరారు రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రస్తుతం హేల్పర్ కు 50 వేలు టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికీ సమ్మె కాలము వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాల పెరగడం లేదని ఆందోళన తెలిపారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నోచుకోవడం లేదని అన్నారు ప్రభుత్వము ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడి టీచర్లను ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు .నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు అంజలి, విజయలక్ష్మి,పద్మ,,విజయ భారతమ్మ,కవిత,తదితరులు పాల్గొన్నారు

## నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అక్షర విజేత పటాన్చెరు
సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులని, విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఓరుగంటి సమ్మిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ టి.పి.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, ఇక నుండి సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రాథోడ్, కౌన్సిలర్లు కృష్ణ, చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు,సీనియర్ నాయకులు తలారి యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ను నియంత్రిస్తాం.... గంజాయి అమ్మిన, తాగిన కేసులు తప్పవు.... ఎస్పీ



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్ను పల్నాడు ఎస్పి మల్లికా గార్గ్ సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సెన్సిటివ్ గ్రామాలు ఏమి ఉన్నాయి కేసులు తదితర విషయాలను పరిశీలించామన్నారు. చిలకలూరిపేటలో ట్రాఫిక్ నియంత్రిస్తామని తెలియజేశారు. గంజాయి తాగేవాళ్ళని సహించమని ఆ కేసులన్నీ పరిశీలించి గంజాయి విక్రయించిన తాగిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ మీడియా వివరించారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ



అక్షర విజేత సిద్దిపేట
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కవిత తెలిపారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్తో కూడిన ఉచిత శిక్షణను అందజేయనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల 17 నుంచి జూలై 10 వరకు ఆన్లైన్ టి ఎస్ ఎస్ స్టడీస్ సర్కిల్ .కం. ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్



అక్షర విజేత పటాన్చెరు
నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండలం ఘనాపూర్ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాశిరెడ్డి, విట్టల్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పై వివిధ పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులకు సన్మానం.

అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రమోషన్ పై వివిధ పాఠశాలలోజి ఎహెచ్ఎం పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగినది ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు తమతమ పాఠశాలలో పాఠశాలను అన్ని విషయాలు అభివృద్ధి జరిగేటట్టు చూడాలని కోరారు ఇట్టి సందర్భంగా ఉపాధ్యాయ బృందం కూడా తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు శ్రీనయ్య వెంకటేశ్వర్లు ఎబినేజర్ సూర్య మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్ జగదీష్ నలా నరసింహ చంద్రయ్య జనార్దన్ రెడ్డి శ్రీపతిరావు సైదా నాయక్ అశోక్ రెడ్డి దేవకుమార్ లక్ష్మయ్య అజార్ అలీ అక్కిరెడ్డి లింగారెడ్డి కలమ్మ నాగేంద్రమ్మ ఉమామహేశ్వరి మంజుల సీతారాం సంపత్ కుమార్ దయాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బోనాల సమర్పణ, జాతరాలను నిర్వహిస్తూ అమ్మవారిని కొలవడం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగం : ఎమ్మెల్యే





అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రధమ వార్షికోత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ బోనాల సమర్పణ, జాతరాలను నిర్వహించడం ద్వారా అమ్మవారి కృపా కటాక్షాలు మనపై సంపూర్ణంగా ఉంటాయని నమ్ముతూ తెలంగాణ ప్రజలు అమ్మవారికి వేడుకలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, దాసరిపల్లి ఆనంద్, ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, దేవాలయ చైర్మన్ ఈదులకంటి నరసింహా గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు బిక్షపతి గౌడ్, తురాయి పాండుగౌడ్, డైరెక్టర్ ఈదులకంటి యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఈదుల కంటి శ్రీనివాస్ గౌడ్, ఎం. సుధాకర్ గౌడ్, ఎల్. అరుణ్ గౌడ్, నర్సింగ్ రావ్ గౌడ్, ఎం. జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





అక్షర విజేత పటాన్చెరు
సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులని, విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఓరుగంటి సమ్మిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ టి.పి.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, ఇక నుండి సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి రాథోడ్, కౌన్సిలర్లు కృష్ణ, చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు,సీనియర్ నాయకులు తలారి యాదగిరి, చౌటకూరి మైపాల్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి సాగు పై అవగాహన వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం లో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఈ వర్షాకాలంలో అనువైన వరి రకాలు మరియు వరిలో వస్తున్నటువంటి నూతన వరి వంగడాలను పండిస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నటువంటి ఆదర్శ రైతు మరియు సేంద్రియ పద్ధతిలో వరి పంటను పండిస్తూ తన సొంతంగా మార్కెటింగ్ చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నటువంటి మహిళా రైతు యొక్క విజయగాధల్ని ఈ కార్యక్రమంలో ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది మొదటగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త శ్రీ కృష్ణ గారు మాట్లాడుతూ వర్షాకాలానికి అనువైన రకాలను రకాల ఎంపిక మేలైన విత్తనాలను విత్తడం నారుమడి యజమాన్యం ప్రధాన వరి పంటలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గూర్చి రైతులకు అవగాహన కల్పించి తదుపరి రైతుల నుండి వరి సాగులో వస్తున్నటువంటి సందేహాలను తీర్చడం జరిగింది. తదుపరి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ వారిచే అవార్డు పొందినటువంటి నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఉత్తమ మహిళా రైతు శ్రీమతి లావణ్య గారు సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో వరి సాగు విధానాన్ని అదేవిధంగా సేంద్రీయ పద్ధతిలో పండించిన వరి పంట తర్వాత బియ్యం గా మార్చి తన సొంతంగా మార్కెటింగ్ చేసుకుంటూ తన పండించిన పంటకు అధిక ధరలు పొందే విధంగా తాను అవలంబిస్తున్నటువంటి పద్ధతులను ఇతర రైతులతో తన విజయ గాదను పంచుకోవడం జరిగింది తదుపరి వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ప్రాచుర్యంలో పొందినటువంటి నూతన వరి వంగడాలను పండిస్తూ పండించిన వరి విత్తనాలను ఇతర రైతులకు అమ్ముతూ అధిక ఆదాయం పొందుతున్నటువంటి సంగారెడ్డి జిల్లాకు చెందినటువంటి ఆదర్శ రైతు శ్రీ జనార్దన్ గారు తాను ఏ విధంగా నూతన వరి వంగడాలను సేకరించి పండించి పండించిన వరి విత్తనాలను ఇతర రైతులకు అమ్మడం ద్వారా ఆదాయం ఎలా పొందుతున్నాడో ఇతర రైతులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ గోపి గారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు శాస్త్రవేత్తల ద్వారా ఆయా కాలానికి సంబంధించిన సంబంధిత అంశాలను సుదీర్ఘ అనుభవం కలిగినటువంటి శాస్త్రవేత్తలచే ముఖాముఖి కార్యక్రమం చేపట్టడం ద్వారా రైతులకు వ్యవసాయ విజ్ఞానం పెంపొందడానికి అవకాశం ఉందని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాగు సంబంధ అంశాలను సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు రైతు నేస్తం కార్యక్రమం జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతు వేదికల్లో ఏర్పాటు చేయబడుతుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరడం జరిగింది చివరగా వర్షాధారంగా మక్కజొన్న పంట విత్తనం దగ్గర నుండి కోత వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి మక్క పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త శ్రీ నగేష్ కుమార్ రైతుల వివరించడం జరిగింది తదుపరి మొక్కజొన్న పంటలో వివిధ రైతుల అడిగినటువంటి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ సతీష్ హరి ప్రసాద్ వ్యవసాయ డివిజన్ పరిధి వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు

## విద్యలో పేట జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి.... మరికల్ లో రిషి పాఠశాల ప్రారంభం.... పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి.... విద్యలో





మరికల్ :నారాయణపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రైచూర్ వెళ్లే రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన రిషి హై స్కూల్ ను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కి రిషి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, పాఠశాల డైరెక్టర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు ల ఆధ్వర్యంలో శాలువలు, పూలమాలతో ఘనసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలను ఉన్నత స్థాయిలో చదివించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి, పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, సైకాలజిస్ట్ కృష్ణ మనోహర్, వరలక్ష్మి, రిషి పాఠశాల డైరెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు కేరళ పాఠశాల ఉపాధ్యాయ బృందం , మరికల్ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.సూర్య మోహన్ రెడ్డి, సైకాలజిస్ట్ కృష్ణ మనోహర్, వరలక్ష్మి, రిషి పాఠశాల డైరెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు కేరళ పాఠశాల ఉపాధ్యాయ బృందం , మరికల్ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షపై సిబిఐ విచారణ జరపాలి.

### ఎన్.ఎస్.యు.ఐ నారాయణ పేట జిల్లా కార్యనిర్వహాక అధ్యక్షులు దామోదర్ రెడ్డి.






అక్షర విజేత, మరికల్/ధన్వాడ
మరికల్ : నీట్– 2024 ప్రవేశ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సిబిఐ తో విచారణ జరిపించాలని, నీట్ ప్రవేశ పరీక్షలు మళ్ళి నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్.యుఐ నారాయణ పేట జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు వింజమూరు దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు.నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రం కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద విగ్రహం ముందు నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా విద్యార్థి నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 14 విడుదల కావాల్సి ఉండగా 10 ముందుగానే ఎన్నికల ఫలితాల విడుదల రోజు చేయడం వెనుక ఉన్న కారణాలపై తమకు అనుమానాలున్నాయని మండిపడ్డారు. నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ఒక సమాధానంకు నాలుగు మార్కులు, ఒక తప్పు సమాధానానికి నాలుగు మార్కులతో పాటు ఒక్క మార్కు నెగటివ్ ఉంటుంది. కానీ ఇందులో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయని కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడుగుతుంటే యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామంటూ దాటివేసే ధోరణిలో ఉందని ఆరోపించారు. గ్రేస్ మార్కులు కలపాలనె నిబంధనల్లో లేకున్న ఎలా కలిపారో చెప్పాలని ప్రశ్నించారు. పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో రాసిన విద్యార్థిలకు వరుసగా ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపుతుందన్నారు. ఒకపక్క ప్రవేశ పరీక్ష పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టకుండా, విద్యార్థులకు అన్యాయం చేస్తుందని, అలాగే కోన్ని చోట్ల జరిగిన మాల్ ప్రాక్టీస్ వలన చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. 2024 నీట్ పరీక్షల్లో జరిగిన స్కామ్ బయపడాలంటే సిబిఐ విచారణ చేపట్టాలని, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, పేపర్ లీకేజిపై నరేంద్రమోదీ బాధ్యత వహించి, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఎన్ టి ఏ ను రద్దు చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయిలలో జరిగే ప్రవేశ పరీక్షలలో అవినీతి జరుగుతుందిని, ఈ అవినీతిని అరికట్టాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఒకటే పరీక్ష ఉండటం వలన అవినీతిని అరికట్టవచ్చనే ఉద్దేశంతో చేపట్టిన నీట్ యూజీ పరీక్షలలో సైతం అవినీతి, అక్రమాలు జరగడం ప్రభుత్వల చేతకానితనానికి నిదర్శనమని అలాగే నీట్ ప్రవేశ పరీక్షను కేవలం హింది, ఇంగ్లీష్ లలో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషలలో కూడా నిర్వహించి దక్షణాది రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్.యుఐ నారాయణ పేట నియోజక వర్గ అధ్యక్షులు హరిశ్వర్ రెడ్డి,మరికల్ మండల అధ్యక్షులు నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అన్వార్ సదాత్ ,సమర్ రెడ్డి,మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 19,2024
హైదరాబాద్

## బీజేపీ పార్టీ అసెంబ్లీ స్థాయి సమావేశం లో పాల్గొని ప్రసంగించిన పీసరి కృష్ణా రెడ్డి



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :– పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రం లో నరేంద్ర మోడీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అందులో భాగంగా కుత్బుల్లాపూర్ ఐడీపీఎల్ చౌరస్తా హెూటల్ జైస్ ఇన్ బంకిట్ హాల్ లో అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ అధ్యక్షతన సమావేశం తెలంగాణ లో బీజేపీ 8 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకొన్నందుకు రెండు కేంద్రమంత్రి పదవులు దక్కడం తెలంగాణ కు ఘర్వకారణం దీనిలో భాగంగా కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రిగా శ్రీ కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి గా బండి సంజయ్ ప్రమాణ స్వీకారం చేసి ఎల్లుండి గురువారం హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్పోర్ట్ వస్తున్న సందర్బంగా వారికి ఘనంగా ఆహ్వానం పలకడానికి సమావేశం నిర్వహించడం జరిగింది.మన పార్లమెంట్ పరిది మల్కాజ్గిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఘన విజయం సాధించిన శుభ సందర్బంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి మోడీ చరిష్మాతో పాటు క్యాండిడేట్ ఈటల రాజేందర్ వ్యక్తిత్వానికి ముఖ్యంగా కార్యకర్తలు పడ్డశ్రమ అని గుర్తు చేశారు, ఎలక్షన్ సమయంలో వారు పడ్డ ఇబ్బందులు చాలా ఎక్కువ వారిశ్రమ ఎంతైనా వెలకట్టలేనిది కష్టపడ్డ కార్యకర్తలను ప్రత్యేకంగా గుర్తించి వారిని హక్కున చేర్చుకోవాలని పడ్డ శ్రమను మరిచిపోవద్దని వారికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవాలని పెద్ద నాయకులను కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు మేడ్చల్ జిల్లా కన్వీనర్ డా ఎస్ మల్లారెడ్డి రేపటి కార్యక్రమం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, శేఖర్ ముదిరాజ్ సులోచన, దుండిగల్ మున్సిపల్ నుండి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ యువమోర్చ అధ్యక్షులు ఆకుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## పౌర సేవలు, అభివృద్ధిలో ప్రజాపాలన ముద్ర కనిపించాలి: ప్రత్తిపాటి

### మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష

అక్షర విజేత చిలకలూరిపేట





పౌర సేవలు, అభివృద్ధిలో ప్రజాపాలన ముద్ర కనిపించాలన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఆ దిశగా తక్షణం కార్యచరణ ప్రారంభించ్చాలని అధికారులకు సూచించారు. తాగునీరు, పారిశుద్యంపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఈ విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలుషిత నీరు, అపరిశుభ్ర పరిసరాల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై అన్ని విధాలుగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో మున్సిపల్, పౌరసరఫరాల శాఖ అధికారులతో ప్రత్తిపాటి సమీక్షించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. పెండింగ్ పనుల పురోగతిని తెలుసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దామని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటి పాలన అంతమైందని... ఇక అభివృద్ధే లక్ష్యంగా తమ పాలన సాగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రారంభమై.. మధ్యలోనే ఆగిపోయిన ప్రాజెక్టులకు కూడా మోక్షం లభిస్తుందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఇకపై చిలకలూరిపేట అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలు ఏమిటో? అధికారులుగా మీ సలహాలు, సూచనలు చెబితే తదుపరి చర్యలు తీసుకుంటానని చెప్పారు. పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతుల కల్పనతో పాటు అక్కడికి వెళ్లే రహదారిని బాగు చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అతి త్వరలోనే చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్లు ప్రారంభించి నిరుపేదలకు రూ.5కే మంచి భోజనం అందిస్తామని తెలిపారు. అన్న క్యాంటీన్ భవనాలకు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించాలని పురపాలక అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీపై పౌరసరఫరాల శాఖ డీటీతో చర్చించారు. అగ్నిమాపక శాఖ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమను పరిచయం చేసుకుని శాఖల గురించి వివరించారు.

## లక్ష్మీగూడా కార్గో రోడ్డును ఆనుకొని అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మిస్తున్న షెడ్లు...

### ప్రజాప్రతినిధుల అండదండలతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి అధికారులు



అక్షర విజేత, రాజేంద్రనగర్ ప్రతినిధి:
రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి అనుమతులు ఇవ్వకపోయినా కొంతమంది రాజకీయ నేతలు అక్రమ షెడ్ల నిర్మాణాన్ని యదేచ్చగా కొనసాగిస్తున్నారు. వీరికి రాజకీయ నేతల అండదండలు పూర్తిగా ఉండడంతో తమను ఆపే వాడే లేదని నిజంగా పదుల సంఖ్యలో అక్రమ షెడ్లను నిర్మించి కిరాయిలకు ఇస్తున్నారు. ఎక్కడైనా ఇల్లు ఫ్యాక్టరీ షెడ్ల నిర్మాణాలు చేపట్టాలంటే జిహెచ్ఎంసి రూల్స్ ప్రకారం అధికారుల నుంచి అన్ని అనుమతులను తీసుకోవాల్సి ఉంటుంది. అలాంటి అధికారులను సైతం ప్రజాప్రతినిధుల పేర్లతో భయభ్రాంతులకు గురిచేసి ఇష్టానుసారంగా షెడ్లు అక్రమ నిర్మాణాలు నిర్మించడంలో మహిళాడుదేవ్ పల్లి డివిజన్ కీరఫ్ అడ్రస్ గా మారింది. రాజకీయ ఓ బడా నేత పార్టీలో కొనసాగుతున్న ఓ నేత ఎయిర్పోర్ట్ కోసం ఏర్పాటుచేసిన కార్గో రోడ్డును ఆనుకొని వారి స్థలం ఉండడంతో సుమారు 20 ఫీట్ల ఎత్తు వరకు డిస్మెంటల్ని నింపి కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. అనధికారికంగా కొనసాగుతున్న ఈ షెడ్ల అక్రమ నిర్మాణాలను ఆపేందుకు తమపై రాజకీయ నేతల ఒత్తిళ్లు ఉన్నాయని సాక్షాత్తు టౌన్ ప్లానింగ్ అధికారులే పేర్కొంటున్నారు. డివిజన్ పరిధిలో అనుమతులు పొందకుండా నిర్మించిన షెడ్లు ఇంటి నిర్మాణాలు ప్రహరీ గోడలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి కానీ సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో వెనుకన్య వేస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రా వ్యక్తం చేస్తున్నారు. అధికారం ఉంటే ఏమన్నా చేయొచ్చా అని ప్రజలు ఈ మేరకు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారులకు ఈ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందితే అప్పుడు పరిస్థితి ఏంటని స్థానికులు పెదవిరుస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి చూస్తూ చేసుకోవడంతో జిహెచ్ఎంసి నూతన పాలసీని తీసుకువచ్చింది ఇది అందరికీ తెలిసిన విషయమే. రూల్స్ ప్రకారం జిహెచ్ఎంసి అధికారుల నుంచి అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిసినప్పటికీ కొందరు దర్జాగా నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. టౌన్ ప్లాన్ విభాగంలో అవినీతి తిమింగలాలు ఎక్కువ కావడంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయానికి అక్రమ నిర్మాణాలపై ఎలాంటి ఫిర్యాదుల అందిన తక్షణమే అక్రమ నిర్మాణాలకు కూల్చివేసేందుకు ప్రత్యేకమైన టీం ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరి రాజేంద్రనగర్ సర్కిల్ పదది లోని అన్ని డివిజన్లలో అన్ని కాలనీలలో నిర్మాణంలో ఉన్న అక్రమ నిర్మాణాలు షెడ్ల నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రజలు టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. తాము త్వరలో ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నత స్థాయి అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని పేర్కొంటున్నారు. సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో అత్యధికంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న డివిజన్ ఏదైనా ఉందంటే అది మైలార్ దేవ్ పల్లి అని చెప్పుకోవచ్చు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలకు ఆదర్శంగా మంత్రి లోకేష్ ప్రజాదర్బార్: ప్రత్తిపాటి

### మంత్రి లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర్ విజేత చిలకలూరిపేట
రాష్ట్ర శాసనసభ్యులు అందరికీ మంత్రి లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ఆదర్శం అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఓటు వేసి గెలిపించిన ప్రజల సమస్యలు, కష్టాలు నేరుగా విని, పరిష్కారం చూపడంలో ఉన్న సంతృప్తి మరెక్కడా రాదన్నారు. ఇదే బాటలో కొత్త, పాత ఎమ్మెల్యేలంతా నడిస్తే కూటమి ప్రజా ప్రభుత్వానికి తిరుగు ఉండదన్నారు. మూడు దశాబ్దాలుగా చిలకలూరిపేట ప్రజలతో తన అనుబంధం కూడా అదే పంథాలో సాగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శేషవస్త్రంతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన రోజు నుంచి ప్రజలు అందరిలో మార్పు మొదలయింది అనే నమ్మకం కలిగించడంలో విజయవంతం అయ్యామని, వైకాపాకు తెలుగుదేశానికి మధ్య తేడా అదే అన్నారు.

## నేడు మంత్రుల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ!!

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్!!



అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండలంలోని వివిధ గ్రామాల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు. నర్సాపూర్ లోని సాయి కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా మరియు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారుగా శివంపేట మండలంలో సుమారుగా 97 మందికి చెక్కులు మంజూరు అయినాయి కావున నర్సాపూర్ లో జరిగే సమావేశమునకు హాజరై మీ చెక్కులను తీసుకువెళ్లగలరని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి.

### డీఈవో గోవిందరాజులకు వినతి

### బి టియుడబ్ల్యుజే ఐజేయు జర్నలిస్టులు.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియుడబ్ల్యుజే ఐజేయు వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డీఈవో కార్యాలయంలో మంగళవారం డిఇఓ గోవిందరాజులు కు వినతిపత్రం అందజేశారు. గతేడాది మాదిరిగా 2024 –25 విద్యాసంవత్సరా నికి గాను ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలనీ , ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్కులర్ జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు . సానుకూలంగా స్పందించిన డీఈవో గోవిందరాజులు రెండు లేదా మూడు రోజుల్లో ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, టీయూడబ్ల్యూజే ఐజేయు మాజీ నేషనల్ కౌన్సిలర్ సభ్యులు మల్యాల బాలస్వామి, వనపర్తి జిల్లా ఎడ్యుకేషన్ కన్వీనర్ కుమార్, సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య ,ముంత రవి యాదవ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే సమాజంలో మనిషికి గౌరవం గుర్తింపు.

### జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి (డి.అర్.డి.ఏ)ఎస్. కిషన్.



అక్షర విజేత మందమర్రి
విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి. (డి.అర్.డి.ఏ )ఎస్. కిషన్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డం కాదని విద్యను మధ్యలో అపినవారు .కూడా ఓపెన్ గా టెన్త్,ఇంటర్,డిగ్రీ లు చదువుకోవాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈసందర్భంగా శిక్షకులు ఆయనను సన్మానించారు.
ఈకార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ డి.అర్.పి బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.






## కౌలురైతు కార్డుల గురించి అవగాహన సదస్సు



అక్షర విజేత ఎడ్లపాడు
యడ్లపాడు మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో కౌలు రైతు కార్డుల మంజూరు చేయవలసిన విధానంపై గ్రామ వీఆర్వో, ఉద్యానవన, వ్యవసాయ సహాయకులకు అవగాహన కార్యక్రమం డిప్యూటీ తహసిల్దార్ ఎస్ శ్యామలత, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సరిత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చక్రవర్తి నిర్వహించారు. భూ యజమానికి, సాగుదారుడికి మధ్య 11 నెలల భూమి సాగుకు అంగీకారపత్రం వీఆర్వో సంతకంతో ఇవ్వబడుతుందని కౌలు రైతు కార్డు కావలసినవారు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోటో ఇచ్చినయెడల క్షేత్రస్థాయిలో పరిశీలించి కౌలు రైతు కార్డులు మంజూరు చేయబడినని తెలియజేశారు. కౌలు రైతు కార్డులు కొరకు రైతు భరోసా కేంద్రంలో కానీ వీఆర్వోలను కాని, వ్యవసాయ సహాయకులను గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ఉద్యానవన సహాయకులు, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ ఎస్పి



అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని జిల్లా అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ మంగళవారం దర్శించుకున్నారు.ఆలయ అధికారులు వెద పండితులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఆలయ అధికారులు పూజారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేట జిల్లా కలెక్టర్ ను కలిసిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి.



అక్షర విజేత, మరికల్/ధన్వాడ
నారాయణపేట జిల్లా అభివృద్ధి సమిష్టి కృషితో సాధ్యమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేటకు కొత్తగా బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ ను మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## తనువు మనస్సు ఆత్మను ఏకం చేసేదే యోగ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తనువు మనస్సు ఆత్మను ఏకం చేసేదే యోగ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం జూన్ 21 పురస్కరించుకొని మంగళవారం వాసవి క్లబ్ సీనియర్ సిటీజన్స్, వాకర్స్ అసోసియేషన్ తిలక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు యోగ అంటే తనువు, మనస్సును, ఆత్మను ఏకం చేసే ఒకే సాధనం యోగ అని, యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, ఇది హిందూత్వ అధ్యాత్మిక సాధనలలో ఒక భాగం అని ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడ్పడుతుందని అన్నారు. యోగ అనేది ఆనాడు దేవతల, మునుల, మహర్షుల కాలం నుండి మనం చూస్తున్నామని, పరమశివుని దగ్గర నుండి మొదలు పెడితే స్వామి వివేకానంద, బుద్ధుడు,మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రామ్ దేవ్ బాబా లాంటి మహానుభావులు యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందని అన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక జూన్ 21యోగ డేను ఇంటర్నేషనల్ యోగ డేగా జరుపుకునే విదంగా 177 దేశాలు ఐక్యరాజ్య సమితిలో అంగీకారం తెలపడం జరిగిందని, యోగను మన జీవనశైలిలో ఒక బాగాంగా మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన పిల్లలకు కూడా చిన్నప్పటి నుండే యోగ వంటి కార్యక్రమాలు నేర్పించడం వల్ల వారు మానసికంగా, శారీరకంగా దృడంగా, ఉల్లాసంగా, ఆరోగ్యావంతమైన జీవనాన్ని గడిపే ఆస్కారం ఉంటుందని,కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలోకి వచ్చాక యువత చెడు మార్గాలకు వ్యాసనాలకు బానిసలుగా అవుతున్నారని నరేంద్రమోదీ గారు నెహ్రు యువకేంద్రాల ద్వారా స్పోర్ట్స్ విభాగల ద్వారా, వివిధ స్వచ్చంద యోగ సెంటర్ల ద్వారా యోగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఉచిత యోగ సెంటర్లను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ బ్రాహ్మానంద సరస్వతి అర్ష గురుకులం, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చైతుకుల భూమయ్య, సెక్రటరీ దీకొండ దేవేందర్, చిన్న రవీందర్, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ పూరి జగన్నాథ కృష్ణ రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



అక్షరవిజేత, దేవరకొండ
పూరి జగన్నాథ్ శ్రీకృష్ణ రథయాత్ర జూలై 10 వ తేదీన మన దేవరకొండ కు రానున్నడంతో రథయాత్రను విజయవంతం చేయడం కోసం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పోస్టర్లు కరపత్రంలు ఆవిష్కరించి పంచడం జరిగినది దేవరకొండ నియోజకవర్గం లో ప్రతి గ్రామము నుండి శ్రీకృష్ణ రథయాత్రకు భక్తులను అధిక సంఖ్యలో తరలిరావాలని అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు కొనియాడారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రథయాత్ర నిర్వహణ ఏర్పాట్లు చందాల పై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీలకు రసీదు పుస్తకాలను అందించారు. అదేవిధంగా ఈ పూరి జగన్నాథ రథయాత్రలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని కోలాటాలు మరియు వివిధ నృత్యాలతో కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి నక్క వెంకటేష్ కోశాధికారి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ ,పున్న వెంకటేశ్వర్లు, తాడిశెట్టి సుదర్శన్, వాస వెంకటేశ్వర్లు, నీల సంజీవ్ కుమార్, ఇల్లందుల శ్రవణ్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు సిరిపోతు శ్రీరాములు, మహిళా కమిటీ చైర్మన్ చేరుపల్లి జయలక్ష్మి, కో చైర్మన్ గోవిందు శైలజ, అధ్యక్షులు గుమ్మడవెల్లి మహాలక్ష్మి, కార్యదర్శి మోర శ్రీదేవి, కోశాధికారి బెలిదే మాధవి, పంగునూరు లింగయ్య, సముద్రాల ప్రభాకర్, కర్నాటి జనార్ధన్ ,శీల ధర్మయ్య ఎన్ ఎన్ చారి ,నేతల వెంకటేష్ యాదవ్, కొత్త సుబ్బారావు, చీదర్ల శ్రీదేవి, చిలువేరు ముత్తమ్మ గార్లపాటి రజిని ,శీల ధనలక్ష్మి సముద్రాల రేణుక, కుంచకూరి శిరీష, తదితరులు పాల్గొన్నారు

## విజయ్ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ముబారక్ నగర్ లో ఉన్న విజయ్ పబ్లిక్ స్కూల్ యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా పాఠశాలలో అడ్మిషన్ ఫీజుతో పాటు స్కూల్ డ్రెస్, టెక్ట్స్ బుక్స్ ను అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు స్టూడెట్ ఫేడరేషన్ సెక్రేటరీ యూసుఫ్ బిన్ అబూద్ మంగళవారం మండల విద్యాశాఖాధికారిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లగించి ప్రతి విద్యార్థికి టెస్ట్ పెట్టి వారి వద్ద అడ్మిషన్ ఫీజు రూపంలో 15వేల రుపాయలు తీసుకుంటు, పాఠశాలలో వారి స్కూల్ కు సంబంధించిన డ్రెస్ లు, బుక్స్ అమ్ముచున్నారని, ప్రభుత్వ నింబంధనలు పట్టించుకొకండ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని వెంటనే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అవినీతి పాలన కుంటుపడిన పట్టణ అభివృద్ధి

**నాలుగేళ్లయిన అభివృద్ధి నోచుకోలేదు.**

**అవినీతిపైనే శ్రద్ధ ప్రజా సమస్యలు పట్టని పాలకవర్గం.**

**నిధుల అవకతవకలు రికవరీ చేయాలి.**
**సిపిఐ (ఎంఎల్) మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాలయిన మున్సిపల్ అభివృద్ధి నోచుకోలేదు అవకతవకలపై విచారణ జరిపి రికవరీ చేయాలంటూ అమరచింత మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు
డివిజన్ కార్యదర్శి ప్రసాద్ మండల కార్యదర్శి రాజన్న గ్రామ కార్యదర్శి సామెలు మాట్లాడుతూ మున్సిపాలిటీగా ఏర్పడి నాలుగు సంవత్సరాలు గడిచిన పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది సంవత్సరాలలో అభివృద్ధి కన్నా అవినీతి ఎక్కువ జరిగిందని విమర్శలు ఉన్నాయని అన్నారు పట్టణంలో ఉన్న వార్డుల్లో పారిశుద్ధ సిసి రోడ్లు నిర్మాణం కనీస అభివృద్ధి నోచుకోక కుంటుపడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య పనులు కూడా నిర్వహించడం లేదని పారిశుధ్య అభివృద్ధి అవినీతి పలు సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతర్గత రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీసం సామూహిక మరుగుదొడ్లు కొన్ని వార్డుల్లో నిర్మించినప్పటికీ వినియోగంలోకి రాకపోవడం గోధులకు గురికావాల్సి వస్తుందని కొన్ని వార్డులో సామూహిక ఏర్పాటు చేసి. ప్రజలు ఇబ్బందుల పరిష్కరించాలని కోరారు కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా చేస్తున్న అవి తాగడానికి నీరు పని కి రావడం లేదని తాగునీటిని శుద్ధి చేసి తక్షణమే ప్రజలకు అందించాలని తాసిల్దార్ కార్యాలయం నుంచి అండర్ డ్రైనేజీ పనులు చేపట్టాలని డెంగ్యూ మలేరియా రాకుండా పారిశుధ్య పనులు చేయాలని సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మేస్త్రి కురుమన్న మస్ల మనీ అబ్రహం భక్తి రాంచందర్ జిలాని తదితరులు పాల్గొన్నారు

## తీలేరు పంప్ హౌస్ నుండి కోయిల్ సాగర్ కు నీటి విడుదల చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



అక్షర విజేత, మరికల్/ధన్వాడ
మరికల్ :నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని, తీలేరు గ్రామ సమీపం దగ్గర గల తీలేరు పంప్ హౌస్ నుండి కోయిల్ సాగర్ జలాశయానికి మంగళవారం నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నీటి పంపింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అవుతుండగానే మహారాష్ట్ర కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు జూరాలకు నీళ్లు వస్తున్నాడంతో ముందస్తుగానే కోయిల్ సాగర్ కు ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసి రైతులకు అన్నదాతలకు పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, తీలేరు గ్రామ మాజి సర్పంచి రేవతమ్మ, మరికల్ మండల అధ్యక్షుడు వీరన్న నారాయణపేట జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల సీనియర్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, తీలేరు ఎంపీటీసీ సునీత, దండు రాములు, రామకృష్ణ , రాఘవేందర్, రామకృష్ణారెడ్డి, అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వివిధ పాఠశాలలకు వెళ్లే ఉపాధ్యాయులకు సన్మానం.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రమోషన్ పై వివిధ పాఠశాలలోజి ఎహెచం పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగినది ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు తమతమ పాఠశాలలో పాఠశాలను అన్ని విషయాలు అభివృద్ధి జరిగేటట్టు చూడాలని కోరారు ఇట్టి సందర్భంగా ఉపాధ్యాయ బృందం కూడా తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పదోన్నతి పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు శ్రీనయ్య వెంకటేశ్వర్లు ఎబినేజర్ సూర్య మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కొర్ర లోక్యా నాయక్ జగదీష్ నలా నరసింహ చంద్రయ్య జనార్దన్ రెడ్డి శ్రీపతిరావు సైదా నాయక్ అశోక్ రెడ్డి దేవకుమార్ లక్ష్మయ్య అజార్ అలీ అక్కిరెడ్డి లింగారెడ్డి కలమ్మ నాగేంద్రమ్మ ఉమామహేశ్వరి మంజుల సీతారాం సంపత్ కుమార్ దయాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బాల బ్రహ్మాచారికి సన్మానం



కొండపాక జూన్18అక్షరవిజేత
కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూర్గోజు బాలబ్రహ్మము చారి వాస్తు జ్యోతిష్య పురోహితము రాజకీయ కళా రంగాల్లో నైపుణ్యం విశిష్ట సేవలు నిర్వహించినందుకు గానూ మంగళవారం వరంగల్-హనమకొండ ప్రెస్ క్లబ్ లో తెలుగు సాంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఫౌండర్ గౌరీశంకర్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె.నాగరాజు భూర్గోజు బాలబ్రహ్మాచారి కి స్వర్ణకంకణ ధారణ తలపాగ శాలువతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు,రక్షణ సమితి అధ్యక్షులు, విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి పెందోట ప్రభాకర చారి, బ్రహ్మాచారి సురేష్ చారి, శ్రీనివాస్ చారి,చంద్రశేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ



అక్షర విజేత, మాక్లూర్ : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గురుకుల విద్యాలయంలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు చేతుల మీదుగా మంగళవారం వీటిని విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా పోటీ పడుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి మంచి స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో క్రాంతి, వైద్యాధికారి రాజ గంగారెడ్డి, స్థానిక ఎంపిటిసి వెంకటేశ్వరరావు, సచిదానందం, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్లుగా పడావుపడ్డ ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను తిరిగి ప్రారంభం



అక్షరవిజేత, దేవరకొండ
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో దేవరకొండ రైతుల కన్నీరు తూడుస్తాం దేవరకొండ నియోజక వర్గంలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందిస్తాం దేవరకొండ నా గుండెల నిండా ఉంది పదవులకన్నా- నాకు ప్రజలు ముఖ్యం ప్రజల సమస్యలు తీర్చినప్పుడు కలిగే ఆనందం ఏ పదవిలో లేదు రాదు నాకు దేవరకొండ ప్రజలు బావుంటే చాలుఏనాడు పదవుల కోసం ప్రాకులాడలేదుజూన్ 28నాడు డిండి ప్రాజెక్టు నుండి అయకట్టుకు నీటి విడుదల దేవరకొండ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులతో పెండింగ్ ప్రాజెక్టుపై సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలిభూ సేకరణ ఆర్ అండ్ ఆర్ పనులను త్వరగా పూర్తి చేయాలి డిండి కాలువల ఆధునికరణ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి పది గుడ్లు తిన్న పాము నేను ఉపాసమున్నా అని చెప్పినట్టు దేవరకొండకు చుక్క నీళ్లు లేకుండా నాశనం చేసిన కేసిఆర్నాకేం తెల్వదు నేనేం చేయాలే అంతావాళ్లేనని ఆరోపించడం సరికాదు.గత పదేండ్లలో నల్గొండలో జరిగిన అభివృద్ధి శూన్యంజిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతుల ఉసురుపోసుకుందిరాబోయే రోజుల్లో ప్రజలందరికి సంక్షేమం అందిస్తాం ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ లు, ఈ లు, డిఈ లు, ఏ ఈ లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే సమాజంలో మనిషికి గౌరవం గుర్తింపు



అక్షర విజేత రామకృష్ణాపూర్
విద్య ద్వారానే సమాజంలో మనిషికి గుర్తింపు గౌరవం లభిస్తాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి (డి.అర్.డి.ఏ )ఎస్. కిషన్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ లోని జిల్లా వయోజనవిద్య శాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల సఖి సహకారంతో నిర్వహిస్తున్న వయోజనవిద్యా, కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా అభ్యాసకులను శిక్షకుల కుటుంబ సభ్యుల వివరాలను, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకుని వారు డిజైన్ చేసి కుట్టిన దుస్తులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకునేందుకు వయసు అడ్డం కాదని విద్యను మధ్యలో అపినవారు కూడా ఓపెన్ గా టెన్త్,ఇంటర్,డిగ్రీ లు చదువుకోవాలని సూచించారు. వయోజన విద్యను ముందుకు తీసుకెళ్తూ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా స్వయం ఉపాధి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్తున్న మహిళలను ఆయన అభినందించారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కుట్టు శిక్షణ పొందిన వారికి యునిపామ్స్ కుట్టే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఈసందర్భంగా శిక్షకులు ఆయనను సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా వయోజనవిద్యా శాఖ అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ డి.అర్.పి బండ శాంకరీ, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శిక్షణ కేంద్రం సూపర్ వైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షణ కేంద్రం ట్రైనర్ ఉప్పులేటి శారద, శిక్షకులు, అభ్యాసకులు పాల్గొన్నారు.

# పురాణిపేట్ లో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో గల పురాణిపేట్ గ్రామంలో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ప్రారంభం అయింది. డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా గ్రామ యువజన నాయకులు దైడి సురేష్ విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసన్నీ ఇస్తాయని, దేహ దారుణ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజం అని, స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, దృఢమైన సంకల్పంతో ముందుకు సాగాలని కొనియాడారు. గెలిచినవారు మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని, ఓడినవారు గెలిచేందుకు పట్టుదలతో పాటుపడాలని, నిరాశ పడవద్దని ఆయన కోరారు. ముందుగా టోర్నమెంట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, కరచాలనం చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్ లో కొనసముందర్, సంతోష్ నగర్ మధ్య రసవత్తరంగ మ్యాచ్ జరగగా సంతోష్ నగర్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర విజేత గజ్వేల్ :-
సిద్దిపేట జిల్లామర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో లింగంగారి యాదగిరి అనారోగ్యం తో సోమవారం రోజున మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బీజేపీ మండల కోశాధికారి పాలే మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు యాదవ్ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు గోన్లే నర్సిములు మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతకాయల మహేష్,కంచుగాంట్ల మహేష్,విరచారి,గజ నరేష్, ఉడుత మహేష్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ లో యూరోలాజి సేవలు అందిస్తున్నాం -సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటి స్థాయిలో ఇటీవల న్యూరో (నరాల) సేవలు అందించామని, ఇప్పుడు యూరోలాజి (మూత్రపిండ సంబందిత) చికిత్సలు ప్రారంభించామని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ అన్నారు. మంగళవారం నగరంలోని జిజిహెచ్ లో విలేకరుల సమవేశంలో ఆమె మాట్లాడుతూ జిజిహెచ్ లో ఇటీవల న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని, ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవలలో బాగంగా యూరోలాజి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిపిన నియామకాలలో జిజిహెచ్ కి యూరోలాజి విభాగానికి చెందినా డా. శబరినాథ్ రావడం, ఇలాంటి శస్త్ర చికిత్సలను చేయడం చాల సంతోషకరమని తెలిపారు. జిజిహెచ్ లో ఈ వారంలో షేక్ జాని, రవి అనే ఇద్దరికీ మూత్రాశయంలో ఉన్న రాళ్లను శాస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగిందన్నారు. ఈ శస్త్ర చికిత్సలను డా. శబరినాథ్ యురోలోజి శాస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా మూత్రపిండాలకు మిగతా చికిత్సలను సమకూర్చుకొని త్వరలో చికిత్సలు చేస్తామని తెలిపారు. నిజామాబాద్ వాస్తవ్యులు ఎవరైనా మూత్రాశయంలో రాళ్లతో ఇబ్బంది పడుతున్నట్లయితే జిజిహెచ్ లో సంప్రదిచాగలరని సూచించారు. ఈ శాస్త్ర చికిత్స చేయించుకున్న ఇద్దరు పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు బాగున్నాయని, ఈ శాస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రిలో సుమారు 1 లక్ష రూపాయల ఖర్చుతో కూడుకున్న వైద్యాన్ని మాకు ఇక్కడ ఉచితంగా నిర్వహించిన సూపరింటెండెంట్, ఇతర వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# తొర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 2015-2016 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం తొర్తి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 8 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 20న ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ఉద్యోగ మేళాకు ముతూట్ ఫైనాన్స్ నియామకాలు చేపడుతుంది. ఉద్యోగాలు: బ్రాంచ్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ రేలషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, ఇంటర్న్ గ్రాడ్యుయేట్ ట్రైనీ ఉన్నాయని తెలిపారు. విద్యాహర్హత: ఇంటర్మీడియేట్, ఏదైనా డిగ్రీ, బి.బి.ఏ, యం.బి.ఏ వయోపరిమితి : 18 సం"నుండి 30 సం" వరకు ఉండవలెను. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీ నగర్, నిజామాబాద్ ఉద్యోగ మేళ ఉదయం 10.30 గం'ల నుండి 03.30 గం'లు మధ్యాహ్నం లోపల పాల్గొనగలరు. ఇతర వివరాలకు, 9581768413, 9948748428, 6305743423, 9959456793 ఫోన్ ద్వారా సంప్రదించగలరు అభ్యర్థులు తమ బయో డేటా, ఆదార్ కార్డు, ఎస్.ఎస్.సి మెమో, ఫోటో తీసుకురాగలరు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న టాస్క్ ఫోర్స్




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం చింతలమానేపెల్లి మండలం గూడెం బిడ్డ్ వద్ద టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ తణిఖీలలో మహారాష్ట నుండి కాగజ్ నగర్ కు వస్తున్న ఒక మిని అశోక్‌లేలాండ్ వాహనమును తణిఖీ చేయగా అందులో పది ఆవులు ఉన్నాయి. సరైన పత్రాలు లేని కారణంగా అట్టి వాహనాన్ని, పది ఆవులను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## బుధవారం ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటనలి



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ లోని ఉషాహరి కన్వెన్షన్ హాల్లో జరిగే టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మూడవ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అనంతరం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం పర్యటనలో భాగంగా జీళ్ళచెర్వు, కేశవాపురం, ధర్మ తండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్య తండా, లాల్ సింగ్ తండా, గైగొళ్లపల్లి, చౌటపల్లి, బోడియా తండా గ్రామలను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## విధి దీపాలు వెలగవా



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమరంబీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం భట్టుపేల్లి గ్రామ పంచాయతీలో నిర్వహణ లోపంతో వీధి దిపాలు వెలగక లక్ష్మినగర్ కాలనీలో అంధకారం నెలకొంటోంది. గత 2, 3 నెలలుగా దాదాపు ఇదే పరిస్థితి అని కాలనీవాసులు అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా, గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన కూడా పట్టించుకోవడంలేదని లక్ష్మీనగర్ వాసులు వాపోతున్నారు.

## ప్రయాణికులకు శాపంగా మారిన వనపర్తి బస్టాండ్

**-ఎవరికీ పట్టని ప్రయాణికుల ఇబ్బంది.**

**-సదుపాయాల కల్పనలో ఆర్టీసీ నిర్లక్ష్యం.**

**-మెరుగైన వసతులు కల్పించాలని వినతి.**

**-వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము.**





అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస వసతులు కరువయ్యాయి. వసతుల కల్పనలో ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల బస్టాండ్‌లో సరైన సదుపాయాలు లేక ప్రయాణికులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని మంగళవారం వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము అధికారులను కోరారు. నిత్యం వందల బస్సులు, వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఆర్టీసి బస్టాండ్ విస్తరణ, అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు చొరవ చూపడం లేదని ఆర్టీసీ అధికారులకు ఆదాయంపైన ఉన్న ధ్యాస.. సౌకర్యాల కల్పనపైన లేదని బచ్చు రాము ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి 30 ఏళ్లయిన నేటికీ పెద్దగా సదుపాయాలు, విస్తరణకు నోచుకోలేదని ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు నిత్యం వందల సంఖ్యలో బస్సులు నడుస్తుంటాయి వేలసంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కాగా నేటికీ సరైన సదుపాయాలు సమకూర్చకపోవడం ప్రయాణి కులకు శాపంగా మారిందని బచ్చు రాము అన్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు తాగునీటి వసతి, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, స్థానికులు ఏళ్ల కాలంగా అధికారులను కోరుతున్నా స్పందన లేదని అన్నారు. బస్టాండ్ నిర్మించినప్పుడు కట్టిన మరుగు దొడ్లు, మూత్రశాలలు తప్ప నేటికీ ఇప్పటి పరిస్థితులను జనాభాను బట్టి వాటిని విస్తరించలేదు. ఇప్పటికైనా అధికారులు బస్టాండ్ లో ఉన్న లోటుపాట్లను గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను బచ్చు రాము కోరారు.

## సామాజిక సేవలో టేక్మాల్ ప్రెస్ క్లబ్

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



అక్షరవిజేత,టేక్మాల్ : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేసే పాత్రికేయులు సామాజిక సేవాకార్యక్రమాలను చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి,పోగుల వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు టేక్మాల్ ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే ఐజేయూ) ఆధ్వర్యంలో మంగళవారం నాడు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చదువులో రాణించేందుకు గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ చక్కని కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. సమాజ హితం కోసం ప్రజా సమస్యలపై నిరంతరం కలంతో, గళం ప్రశ్నించే పాత్రికేయులు భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రాథమిక స్థాయిలోని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆలోచించడం, ఆచరించడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని తెలిపారు. అలాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహకారాన్ని అందించడం సంతోషకరమైన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోయిని యాదయ్య, గౌవర అధ్యక్షులు ఉప్పు ఆనంద్ కుమార్, ప్రధానకార్యదర్శి క్రిష్ణ, సీనియర్ పాత్రికేయులు బాగయ్య, సభ్యులు పవన్, శంకర్, వెంకట్, రాజు నాయక్, వినయ్, సుధాకర్, లింగం, రాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాజిత్ పాషా, క్రిష్ణ, పీఆర్టీయూ మండల అధ్యక్షులు అమిరోద్దీన్, ఉపాధ్యాయులు రమేష్, పరశురాం, కల్యాణి తదితరులు ఉన్నారు.

## కందుకూరులో మెడికల్ కాలేజ్ స్థలని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో పార్మసిటీలో మెడికల్ కాలేజీ స్థలాని పరిశీలించి కెఎల్ఆర్, రైతులతో కలిసి వారికున్న సమస్యలను అడిగిన తెలుసుకున్నారు, వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు ఈ కార్యక్రమంలో ధరణి చైర్మన్ మాజీ మ్మెల్యే కోదండ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేనాగారి లక్ష్మరెడ్డి కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల్ నాయకులు రైతులు కార్యకర్తలు, తదితరులు పాల్గొనరు

## మొసలి దాడిలో ఆవు మృతి



అక్షర విజేత, మోర్తాడ్ : మొసలి దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన బాల్కొండ నియోజకవర్గ ఏర్గట్ల మండల కేంద్రంలో సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు మునిమాణిక్యం భూమేష్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో చెరువు కట్టన ఆవు, లేగదూడను కట్టేసి బట్టలు ఉతుకుతున్న సమయంలో నీరు త్రాగడానికి ఆవు, లేగదూడ ఊర చెరువులోకి వెళ్లగా ఆవుపై మొసలి దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందిందని, లేగదూడ తృటిలో ప్రాణాలతో తప్పించుకుందని బాధితులు అన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులకు మొసలి గురించి చెప్పిన పట్టించులేదన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి తమ ఆవు బలైనట్టు ఆరోపించారు. సుమారు 90 వేల రూపాయల నష్టం జరిగిందని ప్రభుత్వ అధికారులు, స్పందించి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. చెరువులో దిగి బట్టలుతుకాలంటేనే భయంతో వణికి పోతున్నాం అంటూ రజకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మొసలిని పట్టుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## హెరిటేజ్ పాడి రైతులకు 2 లక్షల ప్రమాద బీమా

**హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన**


**హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ**

**రీజినల్ హెడ్ నర్సింగ్ రావు**



అక్షర విజేత మహేశ్వరం
రైతులు వ్యవసాయానికి అనుబంధ పాడి పరిశ్రమ చేపట్టి లాభాలు గడించాలని హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ,రీజినల్ హెడ్ నర్సింగ్ రావు, ఏరియా మేనేజర్ వెంకటేశం, కొత్తూరు బీఎంసీ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు, సూపర్ వైజర్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. డైరీ కి పాలు పోసే ప్రతి రైతుకి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో మంగళవారం హెరిటేజ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యనారాయణ నర్సింగ్ రావు, వెంకటేశం పాల్గొన్నారు.హెరిటేజ్ ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను పాటి రైతులకు వివరించారు. సబ్సిడీపై దాన,పాడి ఆవులకు ఇన్సూరెన్స్,రుణ సదుపాయం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పశుపోషణ గురించి అవగాహన కల్పించారు. హెరిటేజ్ పాడి రైతులకు పది రోజులకు ఒక సారి రైతులకు అమౌంటు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ప్రమాద బీమా పాత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలంలోని భట్టుపల్లి సమీపంలో ఉన్న పటేల్ గార్డెన్లో ఈనెల 21న ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు పతంజలి యోగా సమితి జిల్లా ప్రచార సమితి శిక్షకుడు దాసరి వినోద్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తేలిపారు. ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు, పురుషులు రావాలని సూచించారు. నిత్యం యోగాసనాలుచేయడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
మంగళవారం జూన్ 18,2024


## టేక్మాల్ నుండీ లింగంపల్లి బస్సును పునరుద్ధించండి.

### నవ్య భారతీ యువజన సంఘం అధ్యక్షులు భాస్కర్



అక్షరవిజేత,టేక్మాల్ : టేక్మాల్ నుండి జోగిపేట, సంగారెడ్డి మీదుగా లింగంపల్లి వరకు తిరిగే బస్సును పునరుద్దరించాలని సంగారెడ్డి డీపో మేనేజర్ ను టేక్మాల్ నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటి భాస్కర్ కోరారు.నిత్యం తిరిగే బస్సును నిలిపివేయడంతో ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు మొన్నటి వరకు పాఠశాలలు,కళాశాలలు సెలువులు ఉండే ప్రస్తుతం పాఠశాలలు కళాశాలలు పున: ప్రారంభం ఐనప్పటికి బస్సు నూ నడుపకపోవడంతో విద్యార్థులు,ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.కావునా వెంటనే బస్సును పునరుద్ధించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.అందుకు డీఎం బస్సును పునరుద్దరిస్తము అని సానుకూలంగా స్పందించినట్లు భాస్కర్ తెలియజేశారు.

## పజల గుండెల్లో నిలిచిన జర్నలిస్ట్ అశోక్ మృతి తీరని లోటు




అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఈనాడు అశోక్ గుండెపోటుతో మరణించడం తీరని లోటు అని ఆర్మూర్ డివిజన్ లోని పత్రికల జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు, మోర్తాడ్ మండల జర్నలిస్టు సోదరులు సాక్షి రిపోర్టర్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్, మోర్తాడ్ మండల సీనియర్ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు బండి నారాయణ, నవతెలంగాణ విలేకరి విజయ్, సురేష్ గౌడ్, ఉర్దూపత్రిక సాదిక్, సామ్రాట్ అశోక్, ప్రజా కలం రిపోర్టర్, భరత్, రాజు, పి.ఎన్.ఆర్ .పలువురు జర్నలిస్టులు ఆర్మూర్ ఈనాడుసీనియర్ జర్నలిస్టు అశోక్ మృతి తీరని లోటు అని అన్నారు. ఈనాడు సీనియర్ జర్నలిస్ట్అశోక్ ఎవరికి భయపడకుండా, ధైర్యంగా నీతి నిజాయితీగా, వార్తలు రాసి ప్రజల గుండెల్లో, జర్నలిస్టుల, నిలిచిపోయారని వారన్నారు. అంతేకాకుండా డివిజన్ కేంద్రంలోని ఆర్మూర్తో డివిజన్ లోని పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల జర్నలిస్టులు, గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ ఈనాడు అశోక్ అంత్యక్రియలకు తరలి వెళ్లి, ఆయన పార్థీ దేహాన్ని తిలకించి, అంత్యక్రియల్లో కన్నీటి వీడ్కోలుతో అంతక్రియల్లో పాల్గొని, మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందజేశారు. కాకుండా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గత ప్రభుత్వం వాస్తవాలను జర్నలిస్టులు సేకరించి వార్తలు వ్రాస్తే నేతలు నుండి నాయకుల వరకు బెదిరింపులు ,కేసులు నమోదు చేస్తామనడం, జిల్లా ఆఫీసులో ఫిర్యాదు చేయడం లాంటి సంఘటనలు జరిగిన సంఘటనలు కోకల్లలు, అయినప్పటికీ ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ప్రశాంతంగా ఉంటూ తన ఫలితాలు చేసుకుంటూ వార్తలు రాస్తూ అటు ప్రజల మన్ననలు, పత్రిక జర్నలిస్టుల, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మండలంలో పొందారు. ప్రస్తుత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వల్ల ఇలాంటి సంఘటనలు జరగవని సర్వత్ర జర్నలిస్టులు పేర్కొంటున్నారు. వాస్తవాలు రాస్తే వాటిని సరిదిద్దుకోవాలి గాని, కేసులు పెడతాం, బెదిరింపులకు పాల్పడడం, లాంటివి జరగవని సర్వత్ర జర్నలిస్టులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ కల్పిస్తుందని, అంతేకాకుండా జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ డివిజన్ ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ గుండెపోటుతో మరణించిన కుటుంబానికి ప్రస్తుత ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

## మహేశ్వరం మండల కేంద్రం లోని (సిహెచ్సి) కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ లో గైర్హాజరైన ఆరోగ్యశాఖ అధికారులపై మండిపడ్డ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి.



అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీలు చేసి గైర్హాజరైన అధికారులపై మండిపడ్డారు. సిహెచ్సి తనిఖీలో భాగంగా అనిత రెడ్డి, రోగులతో మాట్లాడుతూ అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య బృందం ఏ మాదిరిగా పనిచేస్తుందో,మాత్రలు తగినంత అందుబాటులో ఉన్నాయో లేవో అని తెలుసు కున్నారు.హాస్పిటల్ లో ఆపరేషన్ థియేటర్ ను వాడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్లోని రోగులకు ఏ ఇబ్బంది కలిగిన కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర విజేత వార్తకు స్పందన

### బ్రాహ్మణగూడెం లో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారి పై పోలీసులకు ఫిర్యాదు

### ఎవరైనా ప్రభుత్వ కుంటాలను చెరువులను కబ్జా చేస్తె కఠినంగా చర్యలు

### దౌల్తాబాద్ ఇరిగేషన్ సబ్ డివిజన్ ఏఈ ఎ.వైష్ణ

### ప్రభుత్వ అధికారులు నిద్రావస్థలో ఉంటె అక్షర విజేత తట్టి లేపుతుంది





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: మంగళవారం నాడు అక్షర విజేత లో "కలెక్టర్ గారు అటెంక్షన్ ప్లీజ్..! కబ్జా కోరల్లో చిక్కు కున్న ప్రభుత్వ కుంటలు..!" అనె శీర్షికతో ప్రచురించిన కథనానికి ఇరిగేషన్ అధికారులు స్పందించారు. హత్నూర మండలంలోని బ్రాహ్మణగూడెం గ్రామాన్ని దౌల్తాబాద్ సబ్ డివిజన్ ఏఈ ఎ.వైష్ణవి, హత్నూర మండల డీఈఈ రవికుమార్ తొ కలిసి బ్రాహ్మణగూడెం లొ పర్యటించారు. గ్రామంలో జరిగిన కబ్జాల గురించి ప్రత్యేకంగా క్షేత్ర స్థాయిలో సందర్శించి గ్రామస్తుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హత్నూర శివారులోని తాలేం చెరువు, నక్కల కుంట, అయ్యవారి చెరువు, గురుమాస్ కుంటలలో జరిగిన కబ్జాల తీరును పరిశీలించారు. అనంతరం కబ్జా చేసిన కావెల్లి మల్లేష్ గౌడ్, ఎమ్ డి.జాంగీర్ పాషా, అబేద్, అమీర్ లతో పాటు నక్కల కుంటలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో అక్రమంగా ఆశ్రమం నిర్మిస్తున్న బోట్ల మొగులయ్యల పై చర్యలు తీసుకోవాలని హత్నూర పోలీస్ స్టేషన్లో బుధవారం నాడు పిర్యాదు చేయనున్నారు. ఎవరైనా ప్రభుత్వ కుంటాలను చెరువులను కబ్జా చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆమె అక్షర విజేతతొ చెప్పారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ పర్యటన లో స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, లష్కర్ రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రోచారం శ్రీనివాస్ రెడ్డి ఖబర్దార్ మీరు పదవుల్లో ఉన్నప్పుడు ఎవరిని ముందుకు పోకుండా అడ్డుకున్నారు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్



అక్షర విజేత బాన్సువాడ ఆర్సి ఇన్చార్జి బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని చెక్ పోస్ట్ వద్ద గౌరవ నీయులు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ గారి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో భాగంగా వారు మాట్లాడు తూ బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు గౌరవ నీయులు పోచారం శ్రీనివాసరెడ్డి గారు 1983 లో కాంగ్రెస్ లో ఉండి పదవులు అనుభవించి తర్వాత టిడిపి లో చేరి పదవులు ,అధికారం అనుభవించి 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరి పదవులు అధికారం అనుభవించి ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పాటు కావడం తో ఈయన కు అధికారం పదవి లేకపోయే సరికి అల్లాడిపోతున్న గౌరవ నీయులు శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి గ ఖబడ్దార్. మీరు నియోజకవర్గం లో ఎవ్వరికీ ముందుకు పోనివ్వకుండా అడ్డుకున్నారు.కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి అర్హత లేదు రానివ్వము అని మా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తల సాక్షిగా చెబుతున్నాను అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ యం పి పి గంధపు పవన్, రామ్ రెడ్డి, డిసిసి డెలిగేట్ హన్మంతు, మాజీ యం పి టి సి హన్మంతు రావ్ యం పి టి సి కేశ వీరేశం , పోతంగల్ గ్రామ అద్యక్షులు పుల్కంటి సాయిలు, మండల యూత్ అధ్యక్షుడు మన్సూర్, మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఎస్పీ తో మాట్లాడిన ఎంపీ రఘునందన్ రావు. మెదక్ లో జరిగే అల్లర్ల విషయంలో ఆరా తీశారు.



అక్షర విజేత.మెదక్ మెదక్ పట్టణంలో గోమాతలను రక్షించి తప్పుడు కేసుల్లో జైలు వెళ్లిన గోరక్షకులను మెదక్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో ములక్కాత్ ద్వారా పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన మెదక్ ఎంపీ మాధవినేని రఘునందన్ రావు. ఘటనలో అలసత్వం వహించిన సంబంధిత పోలీసులు, జిల్లా ఎస్పీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మెదక్ టౌన్, రూరల్ సిఐలు అతి ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు. వారిని త్వరలోనే ఇంటికి పంపుతానని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడి అన్ని గొడవలు సద్దుమణిగేలా చూడాలని ఆయన కోరారు. పట్టణంలో ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని రఘునందన్ రావు ఎస్పీకి సూచించారు. రఘునందన్ రావు తో పాటు బిజెపి మెదక్ ఇన్చార్జి, నిజాంపేట జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్, బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

### మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువకు ప్రతిపాదన

### పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ అధికారుల ప్రస్తావన



అక్షర విజేత నేలకొండపల్లి
కూసుమంచి : మున్నేరు నుంచి పాలేరు వరకు గ్రావిటీ కాలువను నిర్మించడం ద్వారా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు, తాగునీరుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వద్ద ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు ప్రస్తావించారు. దీనికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి సుముఖత వ్యక్తం చేసి ఈ విషయాన్ని తన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో చర్చించి అమలు చేద్దామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొంగులేటి కట్టుబడి ఉన్నారని ప్రసాద్ రెడ్డి తెలిపారు. పాలేరు క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం అయిన సందర్భంగా పై విషయం చర్చకు వచ్చింది.

## మైనార్టీలకు కొమ్ముకాస్తూ హిందువుల పై కక్ష సాధింపు,,,

### పంజా విజయ్ కుమార్ పై ఆరోపణలు నిరాధారం...

### రామాయంపేట పట్టణ బిజెపి సీనియర్ నాయకులు...



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం దేశంలోనే మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని రామాయంపేట బిజెపి నాయకులు దామోదర్ రావు నవతు రాజు విలేకరుల సమస్యలు మాట్లాడారు, శారద ఫంక్షన్ హాల్ లో జరిగిన బిజెపి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మెదక్ హెడ్ క్వార్టర్ లో జరిగిన గో వద గోసంరక్షణ కోసం సంగ్ పరివార్బంధువులు ప్రజలు సంరక్షించడానికి జరిగిన ఘర్షణలో హిందూ బంధువులకు మైనార్టీ వర్గాల రాళ్ల దెబ్బలు కత్తిపోట్లు సంరక్షించవలసిన బాధితులపై లాఠీచార్జి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు హిందువుల పవిత్ర దైవంగా భావించే గోమాతను చట్ట విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా ఖాతరు చేయని వారిపై చర్యలు తీసుకోకుండా చేసిన వారిపై కేసులు పెట్టడం లాంటి చాట్ చేయడం కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులు సరికాదన్నారు అసలు సమస్య మాట్లాడవలసిన రామాయంపేట కాంగ్రెస్ నాయకులు హిందువుల పై ఏమాత్రం జాలి చూపించకుండా మైనార్టీ వర్గాలకే వత్తాసు పలుకుతూ ప్రెస్ మీట్ ఇచ్చారన్నారు ఐక్యమత్యం లేని కాంగ్రెస్ పార్టీ మూడు చోట్ల వేర్వేరు వర్గాలతో మెదక్ ప్రజలు ఐక్యమత్యంగా ఉండాలనుకోవడం హాస్యాస్పదం అన్నారు గోసంరక్షణ పై మాట్లాడవలసిన హిందువుల కత్తిపూటపై మాట్లాడవలసిన కాంగ్రెస్ నిజాయితీపరుడైన నాయకుడు సామాజికవేత్త పాఠశాలలకు సహకరించి విద్యార్థులకు నడుము కట్టిన పంజా విజయ్ కుమార్ ను విమర్శించడం శోచనీయమన్నారు ఆయన మాట్లాడింది సరియైన విధానమే అయినా ముస్లిం మైనార్టీల ఓటు దండుకోవడానికి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హిందువుల ఓట్లే మూల కారణం అన్న విషయాన్ని మర్చిపోయారని అధిక సంఖ్యకులైన కెసిఆర్ కు పట్టిన గతి కాంగ్రెస్ కూడా పడుతుందని అడ్రస్ లేకుండాసమాధి అవడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కటిక కార్తీక్,కవిత,కోడపర్తి నరేందర్,బండి గిరి తదితరులు పాల్గొన్నారు.



## ఇరు వర్గాల మధ్య ఘర్షణలవల్లే కాంగ్రెస్ నాయకులు దాడి.



అక్షర విజేత. రామాయంపేట

మెదక్ జిల్లా రామయంపేట మండలం మెదక్ టౌన్ లో70 గోమాత లను బక్రీద్ సందర్భంగా తరలిస్తుంటే హిందూ సోదరులు అడ్డుకున్న క్రమంలో హిందూ,ముస్లిం సోదరుల మధ్య జరిగిన ఘర్షణ ల సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ నాయకులు నిన్న ఉదయం బిజెపి పార్టీ పైన, బిజెపి మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి,నిజాంపేట్ జెడ్ పి టి సి సభ్యుడు పంజ విజయ్ కుమార్ పైన చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను బిజెపి తరపున ఖండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లో గోవుల గురించి, హిందువుల పైన జరిగిన రాళ్ళ దాడి, కత్తి పోటు, లాఠీ ఛార్జ్, అక్రమ అరెస్టు ల గురించి హిందువుల గురించి ప్రస్తావించలేదు. కేవలం మైనారిటీ సోదరుల మెప్పు కోసమే, జరిగిన ఎంపీ ఎన్నికల్లో విజయ్ కుమార్ నియోజక వర్గంలో క్రియాశీలకంగా పని చేయటం వల్ల అధికంగా పార్టీకి ఓట్లు రావటం జరిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని బిజెపి నీ బలహీన పరిచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నరు. విజయ్ కుమార్ ప్రజా ఉద్యమాలు, ప్రజా సేవకోసం బిజెపి పార్టీ సిద్ధాంతం కోసం ,మరియు రామాయంపెట్ రెవెన్యూ డివిజన్ సాధన కోసం కీలక పాత్ర పోషించారు.

రాష్ట్ర ప్రభుత్వము మెజారిటీ ప్రజల హిందూ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారు.హిందువుల మనోభావాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కచేయటం లేదు. గో మాత ను తల్లిగా హిందువులు పవిత్రంగా భావిస్తారు. అటువంటి అవులను బక్రీద్ పండుగ పేరుతో చంపుతుంటే హిందూ సమాజం చూస్తూ ఊరుకోదు. ఒక పక్క సుప్రీం కోర్టు గో చట్టం ఉన్నా వాటిని అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఇటు పోలీస్ లు ఈ రాష్ట్రం లో విఫలం అయ్యారు. కాంగ్రెస్ నాయకులు అధికారం ఉంది కదా అని విచక్షణ లేకుండా మాట్లాడుతున్నరు. భారతీయ జనతా పార్టీ నీ మా నాయకులను విమర్శించే స్తాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్ర ప్రసాద్, వొలిశా.దామోదర్, జె. శంకర్ గౌడ్,ఎల్లంగౌడ్ కొడపర్తి. నరేందర్, మేకల.లావణ్య, భరత్ కుమార్,కటిక.కార్తీక్, బండి.గిరి.నాంపల్లి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి కులబాంధువుల చేయూత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని సంఘంబస్తికి చెందిన పద్మశాలి బూర కుమారస్వామి ఇటీవల అకాల మరణం చెందారు. అతనికి భార్య, 8 సంవత్సరాల కూతురు, తల్లి ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు మృత్యువాత పడటంతో వారు దిక్కు తోచని స్థితి పడిపోయారు. మంగళవారం పద్మశాలి కుల బాంధవులు రూ. 22 వేలు, 25 కిలోల బియ్యం అందించినట్లు కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధానకార్యదర్శి కొంగ సంపత్ కుమార్ తెలిపారు.

## బండి సంజయ్ కలిసిన జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు



అక్షర విజేత సిద్దిపేట

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఢిల్లీలోని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కానుక.



అక్షర విజేత: జడ్చర్ల :

జడ్చర్ల కేంద్రంలో ఎమ్మెల్యే గారి మీడియా సమావేశం.జడ్చర్ల నియోజకవర్గంలోని నూతన విద్యా విధానానికి శుభాకాంక్షలు తెలిపారు...తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా సొంత నిధులతో జడ్చర్ల నియోజకవర్గంలోని 274 ప్రభుత్వ పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ షూలు పంపిణీ చేస్తాం.మీడియా సమావేశం లో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి .గత నెలలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 తారీకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా జరుగుతది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని తెలిపారని అన్నారు.అసెంబ్లీ ఎలక్షన్ కంటే ముందు నేను పాదయాత్ర చేస్తూ జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ షూలు ఇప్పిస్తానని చెప్పినట్లుగా నేడు నియోజకవర్గంలోని 274 పాఠశాలలోని 53 వేల పైచిలుకు విద్యార్థులందరికీ షూ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఆగస్టు చివరి లోగా మా కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను కమిటీలుగా వేసి ఆయాగ్రామా ల లో ఉన్న పాఠశాల వెళ్లి విద్యార్థుల సైజులు తీసుకొని విద్యార్థులకు షూలు పంపిణీ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జడ్చర్ల లోనే మొదటిదని అన్నారు.ఇంతకు ముందులాగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎలాగైతే విద్యను అభ్యసించేవారు ఆ విధంగానే పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ వారం రోజులలో పాఠశాలలో నా స్నేహితుల సహకారంతో 20 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 20 టీవీలు కూడా తెప్పించాము. ఎలక్షన్ కోడ్ ఉండడంవల్ల అవి పాఠశాలలో అమర్చలేకపోయాము. తొందర్లోనే ఆ టీవీలను పాఠశాలలో అమర్చి విద్యార్థులకు ఇంగ్లీష్ నేర్చుకోవడానికి, ఆన్లైన్ క్లాసులు వినడానికి ఉపయోగపడేలా చేస్తామని అన్నారు.

## పెన్సింగ్ వేసిన దానిని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని వినాయక నగర్ గణేష్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డబ్బులు పోగు చేసుకొని మున్సిపల్ పార్కు సంరక్షణలో పెన్సింగ్ వేసిన దానిని తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని తాత్కాలిక వినాయక నగర్ గణేష్ కాలనీ అధ్యక్షులు బి. బలరాం డిమాండ్ చేశారు. మంగళవారం వినాయక్ నగర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలనీలో మున్సిపల్ పార్కు కలదని, పార్కుకు ఉత్తరం వైపు 30 ఫీట్ల రోడ్డు అప్పటి లేఅవుట్ ను చేసినవారు వదిలిపెట్టడం జరిగిందని అన్నారు. ఈ 30 ఫీట్ల రోడ్డులో 15 ఫీట్లు ఎల్ పి నెంబర్ 86/81కు సంబంధించిన రోడ్డు అని, మరో 15 ఫీట్ల రోడ్డు పక్కనే ఉన్న సర్వే నంబర్ 275 కు సంబంధించినదని అన్నారు. మొత్తం 30 ఫీట్ల రోడ్డు పార్కుకు, స్కూల్ కు మధ్యలో ఉన్నదని అన్నారు. కాగా 2008లో కాలనీలోని కే భూపతిరావు అనే అతను మునిసిపల్ అధికారుల అనుమతి లేకుండా పార్కుకు ఉత్తరం వైపు గల ఎల్ పి నెంబర్ 86/81 కి సంబంధించిన 15 ఫీట్ల రోడ్డుతో కలిపి పార్క్ 4 వైపుల పెన్సింగ్ వేసి హైకోర్టు నుంచి స్టేటస్కో తెచ్చారని అన్నారు. అనంతరం 2013 డిసెంబర్ 19న అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో 2007కు సంబంధించిన సర్వే నంబర్ మొత్తం సర్వే చేసి హద్దులను నిర్ణయించి పంచనామా రిపోర్టు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ హద్దుల ప్రకారం ఎల్పీ నంబర్ 86 81 లోని 15 ఫీట్లు రోడ్డు పార్కులో కలపబడినదని తెలిసిందని అన్నారు. 2014లో పెన్సింగ్ ప్రకారం కాంపౌండ్ వాల్ నిర్మించుటకు మున్సిపల్ అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిసి కాలనీలోని కొందరు హైకోర్టులో రెడ్ పిటిషన్ వేయడం జరిగిందని, ఆ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హైకోర్టుకు కౌంటర్ అఫిడవిట్ సమర్పించడం జరిగిందని అన్నారు. ఆ అఫిడవిట్ లో పార్కుకు ఉత్తరం వైపు ఎల్ పి నంబర్ 86/81 లో 15 ఫీట్ల రోడ్డు పక్కన సర్వే నంబరు 275 లో మరో 15 ఫీట్ల రోడ్డు తో కలుపుకొని మొత్తం 30 ఫీట్ల రోడ్డు కలదని మేము దానిని మూయడం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని అన్నారు. 2020 లో కాలనీలో అసోసియేషన్ ద్వారా హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ ను వేయడం జరిగిందని అందులో స్టేటస్కో ను తొలగించి పార్కు కు ఎల్పి ప్రకారం రోడ్లను వేసి పార్కును అభివృద్ధి చేయవలని కోరడమైందన్నారు. మా పిటిషన్ లో పేర్కొన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్టేటస్కోను 2024 జూన్ 4 న డిస్మిస్ చేయడం జరిగిందని, జూన్ 10న మున్సిపల్ కమిషనర్ కు డిస్మిస్ ఆర్డర్ కాపీని, అసోసియేషన్ ద్వారా వేసిన పిటీషన్ కాపీలను అందజేసి పార్కుకు ఉత్తరం వైపు ఎల్ పి ప్రకారం రోడ్డు వేసి రోడ్డులో నాటిన చెట్లను తొలగించాలని కోరామని అన్నారు. గతంలో పార్కుకు మూడు వైపుల ప్రహరీ గోడను, ఉత్తరం వైపు 30 ఫీట్ల రోడ్డును వదిలేసి నిర్మించడం జరిగినదని, ఉత్తరం వైపు గోడ లేనందున పార్కులోకి పార్కులోకి కుక్కలు, పందులు ఇతర జంతువులు రావడమే కాకుండా రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని మా దృష్టికి రావడంతో కాలనీవాసులం కొంత డబ్బులు పోగుచేసుకొని తాత్కాలిక రక్షణ కొరకు గతంలో మున్సిపల్ అధికారులు నిర్మించిన గోడను కలుపుతూ ఫెన్సింగ్ వేయడం జరిగినదని అన్నారు. జూన్ 15న భూపతి రావు అతని అనుచరులు ఫెన్సింగ్ ను డామేజ్ చేయడం జరిగినదని, ఈ విషయాన్ని కాలనీవాసులు ఆధ్వర్యంలో నాలుగవ టౌన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ రోడ్డుకు ఎలాంటి సంబంధం లేకున్నా కావాలని భూపతిరావు కొంత మందికి లేని పోనివి కట్టు కథలు కల్పించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరాని సందర్శించిన నాబార్డ్ సంస్థ

### రంగారెడ్డి జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ డి హర్ష రఘురాం



మహేశ్వరం మండలం నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం రెండవ అంతస్తులు(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్న సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం, సందర్శించారు. వీరు మాట్లాడుతు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహాక సంఘాల మహిళలు 20 రోజులపాటు జరిగే ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్,రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా . కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబిత, నాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ . గ్రామాస్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి అశోక్ కథనం ప్రకారం మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి సతీష్ (40) అను వ్యక్తి తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ..ట్రాక్టర్ మెకానిక్ గా పని చేస్తూ..ఫ్యామిలీని పోషించుకునేవాడని, మృతుడికి గత రెండు నెలల క్రితం వివాహం కాగా..ఇంట్లో ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో కుటుంబ పోషణ భారమై..తన కనీస అవసరాలకు డబ్బులు సరిగ్గా సరిపోకపోవడంతో..ఆర్థికంగా ఇబ్బందులు పడేవాడని, అయితే అట్టి ఆర్థిక ఇబ్బందులను భరించలేక సోమవారం రోజున రాత్రి 9:30 గంటలకు పురుగుల మందు తాగగా..చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లగా..చికిత్స పొందుతూ సతీష్ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడని, మృతుడి తండ్రి తిప్పిరెడ్డి దేవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల కార్యకర్తల ప్రత్యేక సమావేశం

### మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి



అక్షర విజేత నసురుల్లాబాద్

కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో, బుధవారం రోజు మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల ప్రత్యేక సమావేశం, నిర్వహించబడుతుందని, నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, (నందు పటేల్) తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు పార్టీ అనుబంధ సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల పరిధిలోని గ్రామాల నుండి భారీ సంఖ్యలో ఈ ప్రత్యేక సమావేశానికి హాజరుకావాలని, మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి తెలిపారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టు అక్రిడిటేషన్ ఇవ్వాలి.... జర్నలిస్ట్ లకు డబుల్ బెడ్ రూమ్లతో కూడిన గృహాలు నిర్మించాలి.. ఏపీడబ్ల్యుజెఎఫ్.



అక్షరవిజేత,భీమవరం:
అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ ఇవ్వాలని, జర్నలిస్ట్ లకు మూడు సెంట్లు స్థలంలో తెలంగాణ తరహాలో డబుల్ బెడ్ రూమ్ లతో కూడిన గృహాలు నిర్మించి ఇవ్వాలని ఏపీ డబ్ల్యుజెఎఫ్ డిమాండ్ చేసింది. ఉండి వ్యవ సాయ మార్కెట్ యార్డులో ఏపీడబ్ల్యుజెఎఫ్ సమావేశాన్ని నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు గుండా రామకృష్ణ, జిల్లా కన్వీనర్ కె నాని, సంఘం సభ్యులు మాట్లాడుతూ గతప్రభుత్వం తీసుకువచ్చిన 142 2 ఎత్తివేయాలని, గతంలోవలె అర్హులైన జర్నలిస్ట్ ల పిల్లలకు విద్యారాయితీ కల్పించాలని, జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయా లని, జర్నలిస్ట్ లపై దాడులకు పాల్పడితే అటువంటి వారిపై చర్యలు తీసుకొనే విధంగా అడ్ హక్ కమిటీ నియమించాలని, ఎస్సి, ఎస్టీ తరహాలో ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని అన్నారు. జర్నలిస్ట్ ల చైతన్యం కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్ర మాలు రూపొందించాలని, అసంఘటిత కార్మికులవలె జర్నలిస్ట్ లను గుర్తించి ప్రత్యేక వైద్య సదుపాయాలు, ఇన్సూరె న్స్ కల్పించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మించి వసతులు కల్పించాలని, జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు, రైలు ప్రయాణాలలో ఉచిత సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై మంత్రిలు, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్ర మంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్. గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో.

### నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత హెల్త్ క్యాంప్




అక్షర విజేత నసురుల్లా బాద్
బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు సాగుతుందని.,మాజీ సర్పంచ్ హరికే సాయిలు తెలిపారు వ్యాధులు, అనారోగ్యాలతో, బాధపడుతున్న వారు, హెల్త్ క్యాంప్ లో పరీక్షలు చేయించుకోవాలని. మందులు ఉచితంగా అందజేస్తానని . ఆయన అన్నారు . గ్రామ ప్రజలకు మెగా హెల్త్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని . తెలిపారు.

## కాకరపల్లి రైతు భరోసా కేంద్రం లో వరి సాగు పై అవగాహన....

### - విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్



అక్షరవిజేత, కోటనందూరు :
స్థానిక మండలంలో కాకరపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో గ్రామ సర్పంచ్ బంటుపల్లి వెంకటేశ్వరరావు చేతులు మీదుగా వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగినది. వరి విత్తనాల పంపిణీ తో పాటు వరి విత్తనాల శుద్ధి కార్యక్రమము జరిగినది. సూడోమస్ మందును ఒక కేజీ వరి విత్తనానికి 10 గ్రాముల చొప్పున విత్తన శుద్ధి చేయటం వలన వరి సాగులో అగ్గి, పొడ తెగులు తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ నరేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి... వేగేశ్న, కాశివిశ్వేశ్వరరాజు 62, వ పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న ఎమ్మెల్యే,రఘురామ కృష్ణంరాజు....





అక్షరవిజేత,భీమవరం:
గ్రామానికి మేలు చేయాలన్న సంకల్పంతో అనేక మంది దాతలు ముందుకు వస్తే గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలకు దాతల సహకారం ఉంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉండి ఎంఎల్ ఏ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు.వేంపాడు గ్రామంలో వేగేశ్న కాశీ విశ్వేశ్వర రాజు( అభిరుచి కాశీరాజు )62.వ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉండి ఎంఎల్ ఏ కనుమూరు రఘురామ కృష్ణరాజు ముఖ్య అతిధి గా విచ్చేశారు. తొలుత వేంపాడు గ్రామంలో వేగులమ్మ అమ్మవారి దర్శించుకున్నారు. అభిరుచి కాశీ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. పేద, వృద్ధ మహిళలకు 300మందికి పేద, వృద్దులకు అభిరుచి కాశీ రాజు ఆర్థిక సహాయంతో తీసుకువచ్చిన దుప్పట్లను ఎంఎల్ ఏ కనుమూరు రఘురామ కృష్ణరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ అభిరుచి కాశీ రాజు పుట్టినరోజు వేడుకల్లో పేదలకు దుస్తుల పంపిణీ అభినందనీయం ఉండి ఎంఎల్ ఏ కనుమూరు రఘురామ కృష్ణరాజు అన్నారు. తెలుగుదేశం కూటమి పార్టీ అధికారంలోకి వచ్చింది రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. అభిరుచి కాశీరాజు గ్రామాభివృద్ధి కోసం అనేకసార్లు నాతో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయన అనుకున్న అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి కొంత సమయం పడుతుందన్నారు. ప్రభుత్వ నిధులు దాత సహకారంతో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందిస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడాను. ప్రధాన సమస్యల పరిష్కారా నికి ప్రతి గ్రామం నుంచి కొంతమంది దాతలు ముందుకు వచ్చే ఆర్థిక సాయం చేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలోవేంపాడు ఉప సర్పంచ్ వేగేశ్న సుమన్, డాక్టర్ లు వేగేశ్న రామకృష్ణం రాజు ,రవికుమార్ రాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జుత్తిగ నాగరాజు, మండలటిడిపి అధ్యక్షులు జివి. నాగేశ్వరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, యిర్రింకి శ్రీనివాసరావు, వి. పుల్లంరాజు, కోటి పాండు రంగారావు, వివిధ గ్రామాల నుంచి టిడిపి ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.వైసీపీ నుంచి టిడిపి పార్టీ లో యిర్రింకి శ్రీనివాసరరావు భార్య యిర్రింకి పద్మావతి గ్రామ సర్పంచ్ గా పనిచేస్తున్నారు అనంతరం వైసీపీ నాయకుడు యిర్రిం కి,శ్రీనివాసరావు ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు

## నూతన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జోగుళాంబ గద్వాల జిల్లా నూతన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం జడ్పీ సమావేశ మందిరంలో ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షుడిగా మల్లికార్జున్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా నందన్ కుమార్,ఉపాధ్యక్షుడిగా రాఘవ బంగారు ఎన్నికైయ్యారు.ఈ సందర్భంగా కో అపరేటివ్ ఎన్నికల అధికారి మహేష్,యాదగిరి అధ్వర్యంలో 8మంది డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగింది. మల్లికార్జున్ గౌడ్,నందన్ కుమార్,రాఘవ బంగారు,లోకేష్ చారి,వెంకటేష్,లక్ష్మన్,నల్లన్న,గోకారి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. 8మంది డైరెక్టర్ల నుండి అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి,ఉపాధ్యక్షుడి పదవులకు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా నూతనంగా ఎర్పాడిన సొసైటీ సభ్యులు మాట్లడుతూ జర్నలిస్టుల ప్రధానమైన సమస్య ఇండ్ల సమస్య అని గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులు పోరాటం చేస్తున్న ఇప్పటికి సాధ్యం కాలేదని ఇప్పుడు ఈ హౌసింగ్ సొసైటీ అధ్వర్యంలో పోరాటం చేసి జర్నలిస్టుల ఇండ్ల కల నిరవెర్చుకుంటామని అలాగే జర్నలిస్టుల సమస్యల పట్ల ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తమాని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో నిషేధిత ఆల్ఫా జోలం డ్రగ్ తయారీ

**డ్రగ్ తయారీ కేంద్రంపై %చీూ.దీ%, సంగారెడ్డి జిల్లా పోలీసుల దాడి**
**కోటి విలువగల 2.6 కిలోల అల్పజోలం ముడి పదార్థాలు (30%స్త్రం%) పట్టివేత**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలంలో గల వ్యవసాయ భూమిని లీజుకు తీసుకొని అందులో కోళ్ల ఫారం నడుపుతూ గుట్టుచప్పుడు కాకుండా గోస్కొండ అంజిరెడ్డి, ప్రభాకర్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, క్యాసారం రాకేష్ అనే నలుగురు వ్యక్తులు కెమిస్ట్రీ అయినా క్యాసారం రాకేష్ సహాయంతో కల్లులో కలిపే మాదకద్రవ్యాలను తయారు చేస్తున్నట్టు పోలీసులకు నమ్మదగిన ఆచారంతో జిల్లా పోలీసులు,టీజీ.%చీూ.దీ% కలిసి దాడి చేయడం జరిగిందని ఈ విషయమై జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ విలేకరులతో మాట్లాడుతూ ఈరోజు %స్త్ర.ఖుఎ% సంగారెడ్డి జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషనులో గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొత్తపల్లి గ్రామ శివారులో సర్వేనెంబర్ 174/28 లో నిషేధిత అల్ప్రాజోలం సయ్యారి కేంద్రాన్ని గుర్తించారని ఎస్పీ తెలిపారు. దీనికి సంబంధించిన మూడి సరుకులు సుమారు కోటి రూపాయల విలువ ఉంటుందని, అల్ప్రాజూలం తయారు చేసే యంత్రాలను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. అల్ప్రాజోలం కల్పిన కలు తాగిన వ్యక్తులపై మెల్లగా ఈ డ్రగ్స్ యొక్క ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాలు కు అలవాటు పడిన వ్యక్తులు వివిధ రకాల సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం జరుగుతుందని ఎస్పి అన్నారు. ఈ డ్రగ్స్ మహమ్మారి మత్తులో అనేకమంది విద్యార్థులు తమ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, వారిని నమ్మి అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అందుకే యువత డ్రగ్స్, గంజాయి బారిన పడుద్దని సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నానని సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ.%చీూ.దీ%, సంగారెడ్డి జిల్లా పోలీసులు సంయుక్తంగా కలిసి పాల్గొన్నారు.

## తూం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



అక్షర విజేత సిద్దిపేట

ఈనెల 16న సిద్దిపేట 1వ వార్డ్ లింగారెడ్డిపల్లిలోని తిమ్మలకుంట చెరువు తూంను కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కులస్థులు కోరారు. ఈ మేరకు సిద్దిపేటలో నీటి పారుదలశాఖ అధికారులకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. చెరువు, మత్ససంపద తమ జీవనాధారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూన్ 19,2024
హైదరాబాద్

## జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ ను సన్మానించిన మమ్మద్ నగర్ మండల్ కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత నిజాంసాగర్

ఈరోజు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్ ని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇవ్వటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి , ఎంపిటిసి నాగభూషణం గౌడ్,మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్,గంగి రమేష్,సిద్దిరామి రెడ్డి,తోట రాజు,సాయ గౌడ్,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ టీచర్లు రారు పాఠాలు చెప్పారు వంతుల వారీగా పాఠశాలకు వస్తున్న టీచర్లు.



అక్షరవిజేత: జడ్చర్ల:

మిడ్జిల్ మండలం వేముల ప్రాథమికోన్నత పాఠశాలలో సమయం 10 గంటలు దాటిన పాఠశాలకు రాని టీచర్లు.

ఏడు తరగతులు ఏడు మంది విద్యార్థులె

పర్యవేక్షణ లోపంతో పాఠశాలలకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులు పట్టించుకోని అధికారులు మిడ్జిల్ మండలంలోఏడు మంది ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన మారని ఉపాధ్యాయుల తీరు, పాఠశాలకు రాని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్.

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ లోనికి రానివ్వదు కాంగ్రెస్ నాయకులు డిమాండ్



అక్షర విజేత నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా ఈరోజు బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల్ వైస్ ఎంపీపీ దశ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది వారు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు గౌరవ నీయులు పోచారం శ్రీనివాసరెడ్డి గారు 1983 లో కాంగ్రెస్ లో ఉండి పదవులు అనుభవించి తర్వాత టిడిపి లో చేరి పదవులు ,అధికారం అనుభవించి 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరి పదవులు అధికారం అనుభవించి ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పాటు కావడం తో ఈయన కు అధికారం పదవి లేకపోయే సరికి అల్లాడిపోతున్న గౌరవ నీయులు %మీరూ% పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఖబడ్దార్. మీరు నియోజకవర్గం లో ఎవ్వరికీ ముందుకు పోనివ్వకుండా అడ్డుకున్నారు.కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి అర్హత లేదు రానివ్వము అని మా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తల సాక్షిగా చెబుతున్నాను అని మాట్లాడడం జరిగింది ఈక్యా క్రమంలో చందూర్. గన్పూర్ లక్ష్మ పూర్. కారేగం. మేడిపల్లి. సాగర్ తండా. గ్రామాల నాయకులు చందూర్దశగౌడ్ మాట్ర సైదు,
అశోక్ రెడ్డి. హై మధ్. కిషోర్. నిరాడీ కృష్ణ. కొర్ర గోపి. ఉమర్. వసంత రావు. బుంరెడ్డి. గంగాధర్. ఆంజయ్య. రాజారెడ్డి. యాకుబ్. ఆఫ్రోజ్. హన్మాండ్లు నర్సారెడ్డి శేఖర్ రెడ్డి.సాయిలు. సుభాష్ శంకర్ తదతరులు పాల్గొన్నారు

## జగన్ మాటలు ప్రజా తీర్పును వ్యతిరేకించటమే

## గత ఎన్నికల ప్రక్రియపై జగన్ ఎందుకు మాట్లాడలేదు

## జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



అక్షర్ విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట: ప్రజాస్వామ్యంలో ప్రజలను తీర్పును ఎవరైనా గౌరవించాల్సిందేనని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. ఈవీఎంలపై వైసీపీ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై బాలాజి స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 'గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఈవీఎంల తప్పా?2019 ఎన్నికల్లో గెలిచినప్పుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తుచేసుకోవాలని గుర్తు చేశారు. . ఆత్మస్తుతి, పరనింద మాని ఇకనైనా జగన్ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. తనపై ,పార్టీపై ప్రజాగ్రహాన్ని కనిపెట్టక పోవడం జగన్ స్వయంకృతాపరాధమేనని వెల్లడించారు.

గత ఎన్నికల్లో ఎందుకు మాట్లాడలేదు...

గత ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చినప్పుడు అది సొంత వ విజయమా?.. కూటమికి 164 వస్తే ఈవీఎంల గురించి మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని, ప్రజా తీర్పును గౌరవించి జరిగిన తప్పిదాలపై పునః సమీక్ష చేసుకోవాల్సిన జగన్ ప్రజాతీర్పును వక్రీకరించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల ముందు తాము చేసిన అనేక తప్పిదాలు, ఎమ్మెల్యేలపై పెరిగిన వ్యతిరేకత, తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజల్లో తీరుగుబాటు మొదలైన విషయాన్ని గమనించకపోవడం జగన్ తప్పిదమన్నారు. ప్రతి విషయంలోనూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని ప్రజల మద్దతు లభించలేదని బాధపడటం చేతులు కాలక ఆకులు పట్టుకోవడమేమని వ్యాఖ్యానించారు. ఈవీఎంల పై వ్యాఖ్యానించే సమయంలో ప్రజాతీర్పును అపహాస్యం చేస్తున్న విషయాన్ని గుర్తించకపోవడం భాధాకరమన్నారు. గత ఎన్నికల్లో ఈవీఎంల ద్వారానే గెలిచినప్పుడు అప్పుడు బ్యాలెట్ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ప్రభుత్వ సంస్థల్ని, వ్యవస్థల్ని నాశనం చేసి, ప్రజల హక్కులను హరించారు కనుకనే ప్రజలు సూస్పష్టమైన తీర్పు ఇచ్చి పక్కన కూర్చొబెట్టారని తెలిపారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### కలెక్టర్ బి ఎం సంతోష్

### కలెక్టర్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలో 14 మంది వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు

### విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఫార్మసిస్ట్ పై సస్పెన్షన్ వేటు





అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వైద్య సిబ్బందికి ఆదేశించారు.మంగళవారం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును సునిశితంగా పరిశీలించి అక్కడి పరిస్థితులు, రోగులకు అందిస్తున్న వైద్యసేవలను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లు ఎంత మంది నిర్దేశిత సమయానికి వచ్చారని రిజిస్టర్ లో పరిశీలించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు 14 మందితో పాటు మరో నలుగురు వైద్య సిబ్బంది గైర్ హాజరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రతిరోజు వారి హాజరు వివరాలను తెలిపే బయోమెట్రిక్ యంత్రంలో గల వారి వివరాలను ప్రింటు తీసి ఇవ్వాల్సిందిగా ఇంచార్జ్ సూపరింటెండెంట్ కు కలెక్టర్ ఆదేశించారు. విధులను సరిగా నిర్వహించని 14 మందికి షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే ఫార్మసి స్టోర్ తనఖీ చేసి స్టాక్ వివరాలు, రిజిస్టర్లు సరిగా నిర్వహించకపోవడం పట్ల ఫార్మసిస్టును వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. కంటి వైద్య చికిత్సకు సంబంధించిన ల్యాబ్ ను పరిశీలించి, కంటి సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్సలు అందించే విధంగా ఆపరేషన్ థియేటర్ ను జులై, 1 నుండి పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 50 పడకల వార్డు లో పేషెంట్లను ( పురుషులను) అందులోకి షిఫ్ట్ చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్స్ నమోదు వివరాలు తెలిపే రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ డా. నవీన్ క్రాంతి , వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గార్గ్ చిలకలురిపేట్ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శన వివరములు.



అక్షర విజేత చిలకలూరిపేట

ఎలక్షన్ సంబంధించిన కేసులలో అరెస్టు కావలసిన ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయవలెను, అరెస్టు అయిన ముద్దాయిలకు గురించి ఎవరికైతే రౌడీషీట్స్ ఓపెన్ చేయాలో ప్రపోజల్స్ వెంటనే పంపాలి.

పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ గురించి మరియు సిబ్బంది యొక్క వెల్ఫేర్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్స్ మరియు సిబ్బంది మండలంలో ఉన్నటువంటి మహిళా పోలీస్ సిబ్బందితో కోఆర్డినేట్ అయ్యి గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ పోలీస్ యొక్క ఇమేజ్ పెంచాలని తెలియజేసారు.

చిలకలూరిపేట టౌన్ లో ఉన్నటువంటి ప్రధానమైన సమస్య "ట్రాఫిక్", సదరు సమస్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకొని ట్రాఫిక్ సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .

గంజాయి తాగేవాళ్ళని సహించమని ఆ కేసులన్నీ పరిశీలించి గంజాయి విక్రయించిన మరియు తాగిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎస్పీ మీడియా వివరించారు.

చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను గౌరవనీయులు పల్నాడు జిల్లా ఎస్పీ మలిక గార్గ్ విజిట్ చేసి, 2004లో మావోయిస్టుల చేతిలో వీరమరణం పొందిన సిఐ ఆర్ ప్రసాదు మరియు సిబ్బందికి శ్రద్ధాంజలి ఘటించారు.

చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఆఫీసర్స్ క్వార్టర్స్ ను విజిట్ చేసి త్వరలో వాటి స్థానంలో కొత్త క్వార్టర్స్ కు ప్రపోజల్స్ పంపుతామని తెలియజేసినారు.

## మాజీ సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేసిన అన్నారం వెంకటరామిరెడ్డి

అక్షర విజేత పిట్లం.

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం కేసీఆర్ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ గా కే ఆర్ సురేష్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా కెసిఆర్ కు పిట్లం మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారం వెంకటరామిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు రాబోయే కాలంలో పార్టీ అభివృద్ధికి గెలుపే లక్ష్యంగా అధికారంలోకి వచ్చే విధంగా కృషి పట్టుదలతో పని చేస్తామని వారు అన్నారు.

## నేడు నిజాం సాగర్ మండలంలో ప్రజా వేదికలో పాల్గొంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు




అక్షర విజేత నిజాంసాగర్

బుధవారం రోజున నిజం సాగర్ మండల కేంద్రంలో ప్రజా వేదికకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు హాజరుకామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో బుధవా రం జరగనున్న ఈజీఎస్ ప్రజా వేదిక కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు గారు హాజరవుతున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ బంధుమిత్రు లు, నాయకులు , కార్యకర్తలు ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ కోరారు.

విజేత
బుధవారం జూన్ 19,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION


## ఘనంగా ఆన్‌పాసివ్ ఆవిర్భావ దినోత్సవం



అక్షర విజేత / పెంట్లవెల్లి
జటప్రోలు గ్రామంలో ఆన్‌పాసివ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆన్‌పాసివ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు ఆన్‌పాసివ్ వినూత్నమైన ఇంటర్నెట్ సేవలను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది.ఇంటర్నెట్ రంగంలో అవసరమైన సరికొత్త సేవల్లో మెయిలింగ్ పరిష్కారాలను అందిస్తు ఓ-మెయిల్, సోషల్ నెట్‌వర్కింగ్‌కు తోడ్పడేందుకు ఓ-నెట్, వీడియో కాన్ఫరెన్సింగ్ కోసం ఓ-కనెక్ట్ సేవలను మరిన్ని సేవలు అందిస్తున్న సంస్థ ఆన్‌పాసివ్ అని మేము మా క్లయింట్‌లకు బలమైన కస్టమర్ సంబంధాలను ఏర్పరచుకోవడం, అమ్మకాలను పెంచుకోవడం, కొత్త అవకాశాలను అన్వేషించడం మరియు వారి వ్యాపారాలను ఆప్టిమైజ్ చేయడానికి మార్కెటింగ్ ఫలితాలను విశ్లేషించడంపై దృష్టి సారిస్తాము. నేటి అత్యంత పోటీతత్వ మార్కెట్‌లో మా క్లయింట్‌ల మొత్తం విలువ ప్రతిపాదనను పెంచే వినూత్న పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని అన్నారు.

## విజయ్ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని ముబారక్ నగర్ లో ఉన్న విజయ్ పబ్లిక్ స్కూల్ యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో అడ్మిషన్ ఫీజుతో పాటు స్కూల్ డ్రెస్, టెక్ట్స్ బుక్స్ ను అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు స్టూడెట్ ఫేడరేషన్ సెక్రేటరీ యూసుఫ్ బిన్ అబూద్ మంగళవారం మండల విద్యాశాఖాధికారిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లగించి ప్రతి విద్యార్థికి టెస్ట్ పెట్టి వారి వద్ద అడ్మిషన్ ఫీజు రూపంలో 15వేల రుపాయలు తీసుకుంటు, పాఠశాలలో వారి స్కూల్ కు సంబంధించిన డ్రెస్ లు, బుక్స్ అమ్ముచున్నారని, ప్రభుత్వ నింబంధనలు పట్టించుకొకండ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని వెంటనే విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పార్యపుస్తకాల పంపిణీ

అక్షర విజేత, మాక్లూర్ : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గురుకుల విద్యాలయంలో ఉచితంగా పార్యపుస్తకాలు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ విఠల్ రావు చేతుల మీదుగా మంగళవారం వీటిని విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా పోటీ పడుతున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి మంచి స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో క్రాంతి, వైద్యాధికారి రాజ గంగారెడ్డి, స్థానిక ఎంపిటిసి వెంకటేశ్వరరావు, సచిదానందం, ప్రగతి తదితరులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి మంచి స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో క్రాంతి, వైద్యాధికారి రాజ గంగారెడ్డి, స్థానిక ఎంపిటిసి వెంకటేశ్వరరావు, సచిదానందం, ప్రగతి తదితరులు పాల్గొన్నారు..

# “కలం”కారులు

**ఆ వృత్తికి వెన్నుపోటు దారులు..!!**
**అధికారుల వద్ద అలంకారులు..!!**
**అక్షరాలతో లక్షాధికారులు..!!**
**సమస్య పరిష్కరణలో వెనుకబాటుదారులు..!!**
**వాస్తవాలు రాసిన వారిపై పెటిషన్లను ఇప్పించడం..??**
**పగటి పూట హీరోలు..రాత్రుల్లో చోరులు..!!**
**ప్రజల వద్ద బహు వేషాకారులు..!!**




అక్షర విజేత వీపనగండ్ల:
అవినీతిని ఆహుతి చేస్తామంటారు. ఆ వేడిలోనే చలికాచుకుంటారు. పట్ట పగలు చుక్కలు చూపిస్తారు. చీకటికి నల్లరంగు అద్దుతారు. తోటి విలేకరిలో మచ్చను చూపుతారు. తమలో మచ్చను పుట్టుమచ్చ అంటారు. అక్షరమే అండగా పలు వృత్తులు నిర్వహిస్తారు. దోపిడీకి అండగా వెన్ను కాస్తారు. తోటి వారు రాస్తే వార్త కాదంటారు. వారు మాత్రం వార్తాహరులు అంటారు.తోటి వారి అక్షర దోషాలను హేళన చేస్తారు. తమ దోషాలను అచ్చు తప్పిదమంటారు.”కలం”కారులు వీరు అక్షరాలకు అలంకారులు. వృత్తిని మరచి.. నిజాయితీకి స్వస్తి పలికి..కాసులకు మరిగి అవినీతి బాటలో దొరికే పరిగే కోసం ఆసక్తి కనపరిచి అవినీతి అవతారం ఎత్తుతున్నారు కొందరు పాత్రికేయులు...అక్రమార్కుల భరతం పడుతూ.. అవినీతి అంతంగా.. ఉన్నత లక్ష్యంతో తను పంతం పట్టి సాధన చేసి అక్షరాలను ఆయుధంగా మలిచి సమస్య పరిష్కారంలో ముందడుగు వేసే పోరాట యోధుడే పాత్రికేయుడు.మండలాలలో కొందరు పాత్రికేయులు వ్యవహరిస్తున్న తీరు పాత్రికేయులందరికీ పాపంలా చుట్టుకుంటుంది. విద్య,అనుభవంతో సంబంధం లేకుండా కొన్ని సంస్థలు జారీ చేస్తున్న ఐడి కార్డులతో కొందరు ఆకతాయిలు కూడా ఈ రంగాన్ని ఎంచుకొని వృత్తినే భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి.. అవినీతికి అండగా నిలుస్తూ లాభదాయకమైన పనుల వైపే మొగ్గు చూపడం వర్ణనాతీతం. ఈ రంగాన్ని నూతనంగా ఎంచుకున్న వారే కాక అనుభవజ్ఞులమని చెప్పుకునే వారిలో కూడా కొందరు అడ్డ దారిలో వచ్చే సొమ్ము కోసం స్వైర విహారం చేస్తూ కాసులను పోగు చేసుకుంటున్నారు. విలేఖరి ముసుగులో పూర్తి అవినీతి పరులుగా మారుతున్నారు.అందుకు బాధ్యతాయుతమైన పాత్రికేయాన్ని అడ్డు పెట్టుకోవడం సిగ్గుచేటని చెప్పాలి. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కొందరి విలేకరులు వార్తలు రాస్తుంటే.. మరికొందరు విలేకరులు ఏమో..!! మాకొచ్చే ఆదాయానికి అడ్డుపడుతూ వాస్తవాలను ప్రచూరియం చేస్తున్నాడని ఈ విలేకరిని ఎలాగైనా కట్టడి చేయాలని ప్రజా ప్రతినిధులతో,అధికారులతో కుమ్మకై తప్పుడు వార్తలు ప్రచురితం చేస్తున్నాడని మీరు ఒక పిటిషన్ ఇవ్వండి అని అధికారులకు చెప్పి నామమాత్రమైన పిటిషన్లను ఇప్పించి భయప్రాంతులకు గురి చేసే ప్రయత్నం అవినీతి విలేకరులు కొందరు తెరలేపుతున్నారు. ఇలాంటి వారి ఆగడాలు ఈ మధ్య కాలంలో మరింత పెరిగిపోయాయి.

నేనేంటో తెలుసుకో..??
ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా...ఉండాల్సిన పాత్రికేయులు వసూళ్లకు పాల్పడడం జిల్లాల వ్యాప్తంగా చర్చ నీయాంశంగా మారింది. అనుమతులు లేని ఇసుక, మట్టి రవాణాలపై అక్షర సమరం సాగిస్తున్న పాత్రికేయులు కొందరైతే.. ఆ తోలకాలను బూచిగా చూపిస్తూ దండుకుంటున్న వారి సంఖ్య అధికంగా పెరిగింది. మరి కొందరేమో..!! సామాన్యులను బెదిరిస్తూ అందిన కాడికి గుంజుతున్నారు. సంఖ్య ఏదైనా,ఎంతైనా ఇచ్చిన కాడికి లాక్కుంటూ విలేఖరి రంగానికి చేటు చేస్తున్నారు. ఎవరైనా వీరికి ఎదురు ప్రశ్నిస్తే..?? నేనేంటో తెలుసుకో..??నా ముందు ఏ పత్రికైనా..?? ఏ ఛానల్ అయినా “బలాదూర్” అంటూ సామాన్యులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదే కాకుండా వంద రూపాయలతో మొదలు పెట్టి వేళల్లో కుంభకోణం చేసే అక్రమార్కులకు కొందరు విలేకరులు కొమ్ము కాస్తూ జల్సా జీవితాన్ని గడుపుతున్నారు.

వసూల్ రాజాలు..!!
వార్తలు రాయరు...సమస్యలతో వారికి అవసరం లేదు..!! సమస్యల పట్ల అవగాహన ఉండదు. తెలుసు కోవాలని ప్రయత్నం చేయరు.కానీ సంస్థలు అందించే ఐడి కార్డులతో మాత్రం నానా హంగామా చేస్తారు. అధికారులు అందించే మర్యాదల కోసం ప్రాకులాడుతుంటారు. కేవలం అధికార యంత్రాంగం వద్ద హడావిడి చూపిస్తూ,సామాన్యులపై పెత్తనం చెలాయిస్తూ అలంకార ప్రాయంగా నిలుస్తున్నారు. పగటి పూట నీతులు వల్లిస్తూ నిజాయితీని కనబరుస్తున్నారు. కానీ రాత్రుల్లో మాత్రం బేర సారాలకై మంతనాలు చేస్తున్నారు. మట్టి,ఇసుక,కట్టెల ట్రాక్టర్ తరలించే వాహనాలను అడ్డుకుంటూ వారి వద్ద నుండి దండుకునే వారి జాబితాలో కొందరు పాత్రికేయులు చేరడం పై ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. సమాజంపై అవగాహన లేనివారు..దోపిడీ దారులు ఈ రంగాన్ని ఎంచుకొని ప్రజల్లో విలేకరి వృత్తిని అపహాస్యం చేస్తున్నారు. వీరిపై సంస్థ యాజమాన్యం కొంచెం దృష్టి సారిస్తే కొంత మేరకైనా దొడ్డి దారి సంపాదనకు అలవాటుపడిన విలేకరులను కట్టడి చేసే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## తల్లాడ పోలీసు వారి ఆధ్వర్యంలో నిరుపేద మృతురాలికి అంత్యక్రియలు.



అక్షర విజేత తల్లాడ:
గత రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా తల్లాడ బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని ఖమ్మం మార్చురీకి తరలించారు. గత రెండు రోజులుగా ఆ మహిళకు సంబంధించిన కుటుంబసభ్యులు, బంధువులు వచ్చినప్పటికీ వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవటంతో ఖమ్మంలో అన్నం ఫౌండేషన్ సహకారంతో తల్లాడ పోలీసులే ఆమె మృతదేహాన్నికి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లాడ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు, మతిస్థిమితం లేని వారు ప్రమాదవశాత్తు మరణించినా, గాయపడినా తల్లాడ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్న ఘటనలు ఉన్నాయి. తల్లాడ ఎస్సై కొండలరావే స్వయంగా దగ్గర ఉండి అనేకమంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని మహిళ చనిపోతే వాటికి అయ్యే ఖర్చులతో పాటు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి మరోసారి మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచారు. దీంతో తల్లాడ ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బందికి పలువురు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఆసరా పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

**డికే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు**



అక్షర విజేత/ కొల్లాపూర్
గత అసెంబ్లీ ఎలక్షన్స్ ప్రచార భాగంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు మా పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి కింద యువతీ యువకులకు 4000 రూపాయలు ఇస్తానని అదే రకంగా ఒక నెల ఆగితే ఆసరా పింఛన్లు 4000 రూపాయలు ఇస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి మాట్లాడారు ఎందుకంటే మీరు అధికారంలోకి వచ్చి ఇప్పటికీ ఆరు నెలలు గడుస్తున్నా ఏ ఒక్క పథకం అమలుకు నోచుకోలేదని కేవలం ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలు గాలికి వదిలేసి ప్రజలను ఏ మార్చకుండా మాట ఇచ్చిన ప్రకారం కచ్చితంగా నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్లు ఒంటరి మహిళ పింఛన్లు! వికలాంగుల పింఛన్లు మరి కొత్తగా బీడీ కార్మికుల పింఛన్లు కచ్చితంగా ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డి కి భారత రాష్ట్ర సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షర విజేత గజ్వేల్ :-
సిద్దిపేట జిల్లామర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో లింగంగారి యాదగిరి అనారోగ్యం తో సోమవారం రోజున మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న బీజేపీ మండల కోశాధికారి పాలే మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు యాదవ్ బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు గోన్లే నర్సిములు మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతకాయల మహేష్,కంచుగాంట్ల మహేష్,విరచారి,గజ నరేష్, ఉడుత మహేష్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,